శ్రీ

శారదాకాంచిక

చతుర్థకింకిణి,

అనఁగా

గ్రామ్యభాషాప్రయోగనిబంధనము.

"కళాప్రపూర్ణ" "సర్వతంత్రస్వతంత్ర" "మహోపాధ్యాయ"

ద్యసంఖ్యాకబిరుద విరాజితులు

బ్రహ్మశ్రీ, వేదము - వేంకటరాయశాస్త్రులవారిచే

విరచితము.

రెండవకూర్పు.

ప్రకాశకులు.

తత్పౌత్రులు,

వేదము - వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్,

4, మల్లికేశ్వరగుడి సందు, లింగిశెట్టివీథి,

మన్నాడి, జి. టి. మదరాసు.

1934

All Rights Reserved.

వెల. అ. 12.

విషయసూచిక.

విషయము.	పుట.
1. ఔచిత్యము సర్వోత్కృష్టప్రమాణము.	౧
2. ఔచిత్యము వ్యాకరణశాస్త్రమునకుం బ్రమాణము. ...	,,
3. స్వభావవర్ణనమందు గ్రామ్యప్రయోగానుశాసనము. ...	౨
4. నాట్యము వినోదకరణము.	,,
5. నాట్యము స్వభావానుకరణము.	౩
6. గ్రామ్యము స్వభావసిద్ధము, శిష్టప్రయుక్తము.	౫
7. ప్రాకృతము సంస్కృతగ్రామ్యమే.	౯
8. భాషాభేద నిర్వహణమునకు ఔచిత్యమే మూలము ...	౧౧
9. మ్లేచ్ఛాదిభాషలుగా ఆంధ్రగ్రామ్యమును మార్పవలయును. ...	,,
10. భాషావిభాషలకు లోకమే ప్రమాణము....	౧౪
11. ప్రకృతగ్రామ్యభాషా ప్రతిషేధాభాసము.	,,
12 నిరుపక్రమ గ్రామ్యమునకుం బ్రతిషేధమని తెల్పుట ...	౧౫
13. భాష్యమందలి యపశబ్దప్రతిషేధము	౧౬
14. భాష్యపరామృష్టాపశబ్దములు ప్రాకృతభాష.	౧౭
15. అపశబ్దానుకరణమునకు భాష్యానుజ్ఞ.	౧౯
16. ప్రాకృతభాషల గ్రామ్యతకు మఱికొన్ని ప్రమాణములు. ...	౨౧
17. అపభ్రంశగ్రామ్యత.	౨౮
18. నీచపాత్రములకు అపభ్రంశప్రయోగానుశాసనము. ...	,,
19. పాత్రోచితగ్రామ్యము జాత్యలంకారమని భోజరాజు. ...	౨౯
20. పురాణరూపకగ్రామ్యము సౌలభ్యార్థమంట.	౩౫
21. సలక్షణములగుటచే ప్రాకృతములు ప్రయుక్తము లంట ! ...	౩౬
22. నీచపాత్ర గ్రామ్యముచే భాష చెడునంట !	౩౮
23. ప్రకృతగ్రామ్యము సింగభూపాలానుశిష్టము.	౩౯
24. గ్రామ్యనిషేధ నాటకనిషేధములు అనుమేయము లంట ! ...	౪౩
25. రూపకలక్షణ ప్రమాణగ్రంథములు.	౪౭
26. ఆంధ్రలక్షణకారుల రూపకరచనానుజ్ఞ.	౪౯
27. ఓఢ్రాదిభాషాగ్రహణదూషణము.	౫౫
28. గ్రామ్యము ప్రహసనములందుమాత్రము ప్రయోక్తవ్యమంట !	౫౯
29. పూర్వపక్షుల "డ్రామాల" స్వరూపము.	,,
30. అనౌచిత్యమే గ్రామ్యత్వమని రుద్రటోక్తి.	౬౧
31. నీచపాత్రములకు గ్రామ్యము పెట్టని నాటకములు గ్రామ్యనాటకములు.	,,
32. అట్టినాటకము లాడవలదని భరతమునిశాసనము. ...	౬౪
33. ఉపసంహారము.	,,

ఇందుదాహృతగ్రంథములు.

1. మహాభాష్యము.
2. శబ్దకౌస్తుభము.
3. భరతమునినాట్యసూత్రము.
4. సరస్వతీకంఠాభరణము.
5. రసగంగాధరము.
6. కావ్యప్రకాశము.
7 రుద్రటునికావ్యాలంకారము.
8. కథాసరిత్సాగరము.
9 సాహిత్యదర్పణము.
10 కావ్యాదర్శము
11. షడ్భాషాచంద్రిక.
12 వికృతివివేకము.
13. కవిశిరోభూషణము.
14. వాచస్పత్యము.
15. అమరకోశము.
16. గౌడవహాముద్రకునిపీఠిక
17. వీబరు(Weber's Indian Literature.)
18. దత్తుఁడు (Dutt's Ancient India.)
19 విల్సను (Wilson's Hindu Theatre)
20 విల్లియంస్ (Monier Williams' Sakuntala—Introduction.)
21. హృషీకేశశాస్త్రికృత ప్రాకృత వ్యాకరణము.
22. చంద్రశేఖరశతకము.
23. నన్నయభట్టీయము.
24. అప్పకవీయము.
25 శ్రీకాళహస్తిమాహాత్మ్యము.
26. మనుస్మృతి.
27. డ్రైడెను (Dryden.)
28. ముద్రారాక్షసము.
29. దశరూపకము.
30. రామాభ్యుదయము.
31. యయాతిచరిత్రము.
32 మనుచరిత్రము.
33 కవెల్ (Cowell's Introduction to Vararuchi's Prakrit Grammar.)
34. ప్రసన్నరాఘవనాటకము.
35 సింగభూపాలీయము.
36. నరసరాజీయము.
37. కావ్యాలంకారచూడామణి.

శ్రీ

అవతారిక.

ఇక్కాలమందు తండోపతండములుగా తెనుఁగునాటకము లుప్పతిల్లుచున్నవిగదా. ఇందు కొన్నియనువాదములు, కొన్నిస్వతంత్రములు. సంస్కృతనాటకములం దొలితొలిం దెనిఁగించినవారు నడునుంబొడమిన తద్దేయ హశాణానువాదములమర్యాద నవలంబించి తమ యనువాదములయందు సంస్కృతమూలములందలి ప్రాకృతాదిభాషాభేదప్రపంచప్రయోజనమును నిర్వహింపరైరి. స్వతంత్రనాటకములవారును ఈ విషయమున పూర్వోక్తానువాదకులకు గతానుగతికులైరి. ఇట్లు జరుగుచుండఁగా ఔచిత్యాభిమాను లొకకొందఱు సంస్కృతనాటకమర్యాదను తల్లక్షణమును అనుసరించి తమయనువాదములందును తమస్వతంత్రనాటకములందును ప్రాకృతాదిభాషాభేదప్రపంచప్రయోజనమును గ్రామ్యభాషాభేదములచే నిర్వహింపందొడంగుదు, మఱికొందఱు, అంతకుమున్ను తమరచించినయనువాదములందు తన్మూలగీర్వాణవాణీనాటకగతభాషాభేదప్రయోజనమును నిర్వహింపక ఏకరూపముగా సంస్కృతప్రాకృతములకు వ్యాకృతాంధ్రమే పెట్టినవారయ్యును, భాషాభేదప్రయోజననిర్వహణధూర్వహములయిన పూర్వోక్తరూపకములవలన ఆప్రయోజనంపుఁగలిమిం బొడగని, తదనంతరము తారు రచియించిన నాటకములందు అట్టిభేదముం బాటింప సమకట్టిరి, కాని, ప్రాకృతాదులకు గ్రామ్యములం బెట్టక అచ్చతెలుఁగుం బెట్టసాగిరి. ఇట్లీనాటకము లెల్ల అభేదములు, అచ్ఛగ్రాహులు, గ్రామ్యగ్రాహులు నని ముత్తెగలయినవి. అయినను ప్రకృతోపయోగార్థము ఈముత్తెగలను గ్రామ్యగ్రాహులు గ్రామ్యత్యాగులునని యిరుదెగలు సేయవచ్చును. ఏతత్కృతులలో గ్రామ్యత్యాగులు తమసంస్కృతనాటకానువాదములలో నీచపాత్రములకు ఉత్తమభాషం బ్రయోగించి భరతోక్తలక్షణమునకుం దప్పి, తమ

స్వతంత్రనాటకములందును భరతముని ప్రోక్తమార్గము నించుకేనియు ననుసరింపక, స్వేచ్ఛామార్గమునం బడినారు. కాని, సలక్షణము, అలక్షణము, అను వాగ్వ్యవహారమును మాత్రము మానినవారుగారు. పైగా వార్తాపత్త్రికలలో భరతమతానుసారి గ్రామ్యగ్రాహినాటకములను గ్రామ్యహేతువుచేఁ దెగడుచున్నారు. గ్రామ్యగ్రాహులును తత్త్యాగినాటకములను అలక్షణములనుచున్నారు. కావున నివ్విషయంబున నాట్యశాస్త్రోపదేష్టలును తద్రచయితలు నయిన పెద్దలసిద్ధాంతముం బ్రకటించుట పెక్కుభంగుల లోకారాధనంబని తలంచి తదర్థమై రచించి యీకింకిణిని శ్రీశారదాదేవతకు నేనిప్పటికే యర్పనము చేసియున్న కాంచికలో గ్రుచ్చినాఁడను.

ఇందుదాహరించిన ప్రమాణములయందు తదాకరగతలేఖకముద్రకాది స్ఖాలిత్యములను మార్ప నిజమతానుకూలముగా మార్చితినను మాట పుట్టునో యనిశంకించితి.

ఈగ్రంథమును 1899-వ సం॥ జూన్‌నెల 4-వ తేదిని నెల్లూరి యాంధ్రభాషాభిమాని సమాజమువారికోరికపై రచియించి వారి మహాసభయందు చదివినాఁడను.

ఇది యముద్రితదశయందుండుటను మన్మిత్రులును ధారాకోట సంస్థానపు దివానుగారునగు శ్రీ బోడపాటి రాజన్నపంతులు బి. ఏ. గారివలన విని ఏతన్ముద్రణమునకై ధనమొసంగిన పర్లాకిమిడిసంస్థానపు ద్వితీయ యువరాజుగారగు శ్రీ శ్రీ శ్రీ పద్మనాభనారాయణదేవు రాజావారియెడ నాకృతజ్ఞతను లోకమునకుం దెలుపుకొనుచున్నాఁడను.

మదరాసు.
జనవరి, 1901.

వే - వేంకటరాయశాస్త్రి.

విజయవిలాసము.

25 100
25·3·73

క్షేమకూర వేంకటరాజ ప్రణీత పద్యకావ్యము. అద్దములోని లిబ్బివలె రసికులకు నబ్బియు నబ్బనియర్థములచే నబ్బురపడుసంగుచు, కాకలీగీతముంబోలె మధురంబయ్యు నస్ఫుటంబై రసికగోష్ఠులయందు సందేహాంతచర్యలకుం గారణంబైన కాకిమెలకువలతో నిండి సాపూర్ణాను భవంబునకు రాక యున్నట్టి యీరసోత్తరప్రబంధము ఎల్లవారికిని సుబోధంబగునట్లు శాస్త్రులవారి వ్యాఖ్యానముతో మరల ముద్రితమగు చున్నది.

సారంగధర చరిత్రము.

పుణ్యావిశేషలబ్ధమృదుమధురవాగ్వైభవంబున చేమకూర వేంకటపతి అమృతంపుఁగూరగా రచించిన యీభవ్యప్రబంధము, సాహసిక ముద్రణములపాలై ఈవితీవియ పూదండ చెత్తతోట్టింబడిన కరణిం బుర ణించుచుండంగని బాగుపఱిచి సటీకముగా శ్రీ శాస్త్రులవారు ముద్రించి యున్నారు. పూమొగ్గలువోలె తామే విడు శ్లేషలును ద్రాక్షాపాకంబున నోరూర రసమొల్కురచనలును, విసివింపని వర్ణనలును, బరువులు నెరు వులుంగాని తోడవులును దీనిని అమృతీకరించినవి. 1 4

ఆంధ్ర హితోపదేశ చంపువు.

చిన్నితరగతుల యందలి బాలురకు బాలికలకును సులువుగా బోధ యగునట్టి శైలిలో సంస్కృతహితోపదేశమునకు శ్రీ శాస్త్రులవారు కా వించిన యాంధ్రానువాదము. 1 4

ఆంధ్ర సాహిత్యదర్పణము.

విశ్వనాథ కవిరాజకృత సంస్కృతగ్రంథమునకు సరియైన యాంధ్రానువాదము. మూలమునందలి ఉదాహరణ శ్లోకములతో చేర్చి ముద్రించితిమి. ప్రథమభాగము. ఇప్పుడే వెలువడినది. 3 0

బొబ్బిలియుద్ధనాటకము.

ద్వితీయముద్రణము ఇప్పుడే వెలువడినది. ఈచిన్నిపాత్రమున శీలసంరక్షణముకై కుసుమసుకుమారముల నాత్మవపువుల నగ్నిసాత్కరించువారును నిజసదాచారమహిమచేత శాపానుగ్రహసామర్థ్యము కలవారును అగు నర్ధాంగలక్ష్ములచే విరాజిల్లుచు, నిజబాహుపరాక్రమముచేత ఆసేతువింధ్యాచలము జమీను లేర్పరించుకొని మానముకై ప్రాణమును తృణప్రాయముగా నొడ్డుచు, ప్రతాపరుద్రాది రాజాధిరాజాధిష్ఠిత హిందూరాజ్య సంస్థాపకులై క్షత్రధర్మౌదార్య వైదుష్యములచేత భీష్మ విక్రమ భోజులను మరపించుచుఁ ఈశ్వరశబ్దము అనన్యవిషయమై పరమశివుని యందే వర్తించునట్లుగా దొరశబ్దము అనన్యకులనామ సాధారణముగా తమకులనామముతోనే సుఘటితమై వెలుగొందు ప్రాభవముగల వెలమదొరలలో ఉదాహరణభూతులైన బొబ్బిలి మహావీరుల పుణ్యచరిత్రము కీర్తింపఁబడినది. 1 0

తాతవెల్లిమిరాదార్

శ్రీయుత శేషగిరిశాస్త్రులు, ఎమ్. ఏ. గారి గ్రంథములు.

ఆంధ్రశబ్దతత్త్వము మొదలైనవి అచ్చగుచున్నవి.

శ్రీ

గ్రామ్యభాషాప్రయోగనిబంధనము.

ఔచిత్యము సర్వోత్కృష్ట ప్రమాణము.

విద్వద్భిస్సేవితః సద్భిర్నిత్యమద్వేషరాగిభిః ।
హృదయేనాభ్యనుజ్ఞాతో యోధర్మస్తన్నిబోధత॥ మనువు

హృదయాభ్యనుజ్ఞచే నౌచిత్యము సూచితము. ధర్మార్థ కామ మోక్షము లనెడు నాల్గు పురుషార్థములకును ధర్మమే కారణము. కాన నౌచిత్య బాహ్యమెల్ల శ్రేయోబాహ్యము. కావున శ్రేయస్సంపాదక విద్య లెల్ల నౌచిత్యానపేతములై యుండవలయును. ఔచిత్య విహీనములు ప్రమాణము గావు.

కావ్యము శ్రేయోర్థము.

"విశ్వశ్రేయఃకావ్యమ్" నన్నయ.

కావ్యాత్మ రసము.

"వాక్యంరసాత్మకంకావ్యమ్." విశ్వనాథుఁడు.

"తదదోషౌపరిష్కృతౌచవాగర్థౌ।
సావాగ్యార్యరసవృత్తిః।
సాధ్యోహిరసో యథాతథంకవిభిః॥" నన్నయ.

రసార్థము వాక్కు. వాగర్థము శబ్దశాస్త్రము. కావున ఔచిత్య విపరీతమగునెడల శబ్దశాస్త్ర మప్రమాణము ఔచిత్యరక్షితమైనచో ప్రమాణము:—

"'తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి'। అత్రేదం విచార్యమ్ । త్రివిధైవ వికృతి రనియమా ద్గ్రామ్యా భవతి, వర్ణన్యూన త్వాధిక త్వాన్యాదృశత్వ లక్షణా । తథాచ చతుర్విధా భాషేతి గ్రామ్యయా సాకం వికృత్యా శ్చాతుర్విధ్యం వదతః శబ్దశాసనా

చార్యస్య సుత్రచి ద్వినియోగ ఇష్ట ఏవ । అన్యథా తత్పరిగణనం ముధా స్యాత్ । [illegible]యోగో హి నాన్యత్ర యుక్త ఇతి తత్తత్స్వభావవర్ణనే కార్యః । అత ఏవోక్త మథర్వణేన 'గ్రామ్యం తత్తద్విధా సాధు కణ్ఠకంఠముఖాహితాః' ఇతి."—కవిశిరోభూషణము

"యుక్తః" అనుటయే తద్గమకము. ఇందువలన గ్రామ్య ప్రయోగంబునకు విషయంబును తదనుశాసనంబును ఉపన్యస్తమైనవి. ఇట్లు వ్యాకరణ శాస్త్రము ఆత్మరక్షకముగా ఆత్మప్రమాణముగా ఔచిత్యము నుపన్యసించుకొను చుండఁగా, ఔచిత్య ప్రసక్తమైన గ్రామ్యమును ప్రతిషేధింప వ్యాకరణ సూత్రోపన్యాసము చేయుట సరిగాదు.

అనుశాసనోపన్యాసము చేతనే ఈనిబంధనగ్రంథము సమాప్తమైనది; కాని, శిష్టసంవాద ప్రదర్శనార్థము దీని నింకఁకంత విస్తరించెదను.

ప్ర॥ గ్రామ్యప్రయోగమున కౌచిత్య మెట్లుకలిగినది?

ఉ॥ కావ్యశాస్త్రసృష్టి వినోదకరణముగా ప్రార్థింపఁబడినది.

భరతనాట్యశాస్త్రము I

మహేన్ద్రప్రముఖైర్దేవై రుక్తః కిలపితామహః
క్రీడనీయకమిచ్ఛామో దృశ్యం శ్రవ్యంచ యద్భవేత్.
నచ వేదవిహారోయం సంశ్రావ్యశ్శూద్రజాతిషు
తస్మాత్సృజాపరం వేదం పఞ్చమం సార్వవర్ణికమ్
ఉత్తమాధమమధ్యానాం నరాణాంకర్మసంశ్రయమ్
హితోపదేశజననం ధృతిక్రీడాసుఖాదికృత్.
వేదవిద్యేతిహాసానా మర్థానాంపరికల్పనమ్
వినోదకరణం లోకే నాట్యమేతన్మయాకృతమ్

మఱియు,

ఆనన్దనిష్యన్దిషు రూపకేషు
వ్యుత్పత్తిమాత్రం ఫలమల్పబుద్ధిః ।

యోఽవేతిహాసాదివ దాహ సాధుః
తస్మైనమః స్వాదుపరాఙ్ముఖాయ॥ దశరూపకము.

ప్ర॥ అగుఃగాక. గ్రామ్యముచే వినోదము అనుభవసిద్ధమా?

ఉ॥ లోకవ్యవహారమందును కొన్నియెడల అనుభవసిద్ధమే. అనుకృతిచే ప్రయోగమందు నిశ్చితము అనుకృతి కీర్తిప్రభావమెట్లన, అనుకార్యానుకృతుల సాదృశ్యబోధచే వినోదముకలుగును. అందులకై యనుకార్యము స్వభావసిద్ధమై ప్రసిద్ధమై యుండవలయును. కాననే స్వభావానుకృతియే నాట్యముగా వినోదకరణముగా బ్రహ్మచే నిబంధింపఁబడినది. ఈక్రింది భరతవాక్యములం గనుఁడు.

XIX.

ఇతివృత్తంహినాట్యస్య శరీరంపరికల్పితమ్.
యోఽయంస్వభావోలోకస్య నానావస్థాన్తరాత్మకః
సోఽఙ్గాద్యభినయైర్యుక్తో నాట్యకంత్వభిధీయతే.
యస్మాత్స్వభావఃసంప్రాప్త్య సాఙ్గోపాఙ్గగతిక్రమైః
ప్రయుజ్యతేజ్ఞాయతేచ తస్మాద్వైనాటకంస్మృతమ్.
లోకస్వభావంసంప్రేక్ష్య నరాణాంచబలాబలం
సంభోగంచైవయుక్తించ తతఃకుర్యాత్తునాటకమ్.

XXI.

యథాజన్తుఃస్వభావస్థం పరిత్యజ్యాన్యదైహికమ్
తత్స్వభావంహిభజతే దేహాన్తరముపాశ్రితః.
వేషేణవర్ణకైశ్చైవ చ్ఛాదితఃపురుషస్తథా
పరప్రభావంకురుతే యస్యవేషముపాశ్రితః.

XXII.

లోకసిద్ధంభవేత్సిద్ధం నాట్యంలోకాత్మకంత్విదమ్.
దేవతానామృషీణాంచ రాజ్ఞాంలోకస్యచైవహి

పూర్వవృత్తానుచరితం నాట్యమిత్యభిధీయతే.
లోకస్య చరితం యత్తు *నానావస్థాన్తరాత్మకమ్
తదఙ్గాభినయోపేతం నాట్యమిత్యభిధీయతే.
ఏవంలోకస్య యావార్తా నానావస్థాన్తరాత్మికా
సానాట్యేసంవిధాతవ్యా నాట్యహేతోః ప్రయోక్తృభిః
యానిశాస్త్రాణియేధర్మాః యానిశిల్పానియాఃక్రియాః
లోకధర్మప్రవృత్తాని నాట్యమిత్యభిసంజ్ఞితమ్.
నచశక్యంహిలోకస్య స్థావరస్యచరస్యచ
శాస్త్రేణనియమంకర్తుం నానాచేష్టావిధింప్రతి.
నానాశీలాఃప్రకృతయః శీలేనాట్యంవ్యవస్థితమ్
తస్మాల్లోకప్రమాణంహి జ్ఞేయం నాట్యంప్రయోక్తృభిః.

XXVI.

స్వాభావికేనరూపేణ ప్రవిశేద్రఙ్గమణ్డపే
ఆత్మరూపంసమాచ్ఛాద్య వర్ణకైర్భూషణైరపి.
యాదృశంయస్యయద్రూపం ప్రకృత్యాతస్యతాదృశమ్
వయోవేషానురూపేణ ప్రయోజ్యం నాట్యకర్మణి.
యథాజీవః స్వభావంస్వం పరిత్యజ్యాన్య దైహికమ్
పరభావం ప్రకురుతే పరదేహముపాశ్రితః
ఏవంబుధః పరంభావం సోఽస్మీతిమనసాస్మరన్
వేషవాగఙ్గలీలాభి శ్చేష్టాభిశ్చ సమాచరేత్.

I.

నాన్దీకృతామయా పూర్వమాశీర్వచన సంయుతా
తదన్తే †నుకృతిర్బద్ధాయథా దైత్యాస్సురైర్జితాః.

---

* వాక్కు సయితము అవస్థయే.

† అనుకృతి యనఁగా రూపకము.

నానాభావోప సంపన్నం నానావస్థాన్తరాత్మకమ్
* లోకవృత్తానుకరణం నాట్యమేతన్మయా కృతమ్
యోఽయం స్వభావోలోకస్య సుఖదుఃఖసమన్వితః
సోఽఙ్గాద్యభినయోపేతో నాట్యమిత్యభిధీయతే.

XIII.

ధర్మీయాద్ద్వివిధా ప్రోక్తా మయాపూర్వం ద్విజోత్తమాః
లౌకికీనాట్యధర్మీచ తయోర్వక్ష్యామి లక్షణమ్.
స్వభావ భావోపగతం శుద్ధం త్వవికృతంతథా
లోకవార్తాక్రియో పేతమఙ్గలీలా వివర్జితమ్.
† స్వభావాభినయోపేతం నానాస్త్రీపురుషాశ్రయమ్
యదీదృశం భవేన్నాట్యం లోకధర్మీతిసాస్మృతా.
యోఽయం స్వభావోలోకస్య సుఖదుఃఖక్రియాత్మకః
సోఽత్రాభినయ సంయుక్తో నాట్య ధర్మీప్రకీర్తితా.

విశ్వనాథకవిరాజు దృశ్యప్రబంధంబుల నిట్లు నిర్వచించినాఁడు:—

దృశ్యశ్రవ్యత్వ భేదేన పునఃకావ్యం ద్విధా మతమ్.
దృశ్యంతత్రాభినేయంస్యా ద్రూపారోపాత్తురూపకమ్.
భవేదభినయోవస్థానుకార స్స చతుర్విధః
ఆఙ్గికోవాచికశ్చైవ మాహార్యస్సాత్త్వికస్తథా.

భరతుఁడు నిట్లు వచించినాఁడు.—

VI.

రసభావాహ్యభినయా ధర్మీవృత్తిప్రవృత్తయః
సిద్ధిస్స్వరాస్తథాతోద్యం గానం రఙ్గస్యసంగ్రహః.
ఆఙ్గికోవాచికశ్చైవ మాహార్యస్సాత్త్వికస్తథా
చత్వారోఽభినయాహ్యేతే యేషునాట్యం ప్రతిష్ఠితమ్.

---

* వృత్తాన్తాను కరణమ్మనలేదు కనుఁడు.

† అభినయము చతుర్విధము, ఆంగికవాచికాది.

"A play ought to be a just image of human nature." *Dryden.*

కాళిదాసుఁడు:—

దేవానామిదమామనన్తి మునయఃకాన్తం క్రతుంచాక్షుషం
రుద్రేణేదముమాకృతవ్యతికరే స్వాఙ్గేవిభక్తంద్విధా
త్రైగుణ్యోద్భవ మత్రలోకచరితం నానారసందృశ్యతే
నాట్యంభిన్నరుచేర్జనస్యబహుధాప్యేకం సమారాధనమ్.

"త్రైగుణ్యోద్భవము" నాట్యము. తమోభూయిష్ఠులకు వాక్సంస్కార మరుదు గదా. ఇందువలన స్వభావానుకృతియే నాట్యమనియు, వినోదకరణమనియు, విశదముగదా. కావుననే కవిశిరోభూషణ కాళుఁడు 'తత్తత్స్వభావవర్ణనే' అని ఔచిత్యసమర్థకముగా స్వభావమునే చెప్పినాఁడు.

వేషవర్ణశ్మశ్రుక్రియాదికమునైతము తత్తత్స్వభావసిద్ధముగానుండవలయు నని భరతాచార్యుఁడు చెప్పియున్నాఁడు.

XXI.

దేశజాతివిధానేన శేషాణామపికారయేత్
వేషంతథాచాభరణం క్షురకర్మపరిచ్ఛదమ్.
అదేశయుక్తోవేషో హి నశోభాంజనయిష్యతి
మేఖలోరసిబద్ధేవ హాస్యంసముపపాదయేత్.
తథాప్రోషితకాన్తాసు మదనాభిహతాసుచ
వేషోవై మలినః కార్యః శిరశ్చాప్యేక వేణికమ్.
వర్తనాచ్ఛాదితంరూపం స్వవేషపరివర్తితమ్
నాట్యధర్మప్రవృత్తం తు జ్ఞేయం తత్రప్రకృతిస్థితమ్.
వర్ణానాంతువిధింజ్ఞాత్వా తథాప్రకృతిమేవచ
కుర్యాదఙ్గస్యరచనాం దేశ జాతివయఃశ్రితామ్.
దేవాగౌరాస్తుకర్తవ్యా వర్ణేచాప్సరసస్తథా
రుద్రార్కద్రుహిణ స్కన్దాస్తపనీయ సమప్రభాః.

దేశంకర్మచజాతించ పృథివ్యాద్దేశసంశ్రయమ్
విజ్ఞాయవర్తనా కార్యా పురుషాణాంప్రయోగతః.
కిరాతబర్బరాన్ధ్రాశ్చ ద్రవిడాః కాశికోసలాః
పుళిన్దాదాక్షిణాత్యాశ్చ ప్రాయేణత్వసితాః స్మృతాః.
శకాశ్చయవనాశ్చైవ పాహ్లవాబాహ్లికాస్తథా
ప్రాయేణగౌరాః కర్తవ్యా ఉత్తరాం పశ్చిమాందిశమ్.
బ్రాహ్మణాః క్షత్త్రియాశ్చైవ గౌరాఃకార్యాస్తథైవచ.

ఇట్టి యల్పవిషయములయందే స్వభావమును ఇంతనిపుణముగా ననుకరింప వలసియుండఁగా కావ్యస్వరూప సర్వస్వమనఁదగినదై ప్రయోగాంగములందు ప్రధానమయిన వాక్కు స్వభావసిద్ధముగా నుండవలదను మతము సమ్మతమెట్లగును?

ఆంధ్రకవుల యీవక్ష్యమాణోదాహరణంబులం బరికింపుఁడు:—

క. అల్లదె కంటే పానపాన
తెల్లనిగట్టుఅుత మబ్బుదేరెడుపాలమం
దెల్లెడఁజూచిన ధరణీ
వల్లభ సీరాము సేన వాలుమెకంబుల్. మనుచరిత్ర.

ఇందలి సీ శబ్దము గ్రామ్యము. దీనిని తద్భవమని సాధింప వ్యస్త ప్రయోగ మెచటను లేదు.

శా. ఓసామీయిటువంటికొండదరిలోనొంటింబులుల్సింగముల్
గాసింబెట్టెడుకుట్రనట్టడివిలోఁగల్జువ్విక్రీనీడనే
యాసంగట్టితివేటిగడ్డనిలునీవాఁకొన్న చోఁ గూడునీ
శ్లేసుట్టంబులు తెచ్చి పెట్టుదురనీకిందేటికోలింగమా. శ్రీకాళ.

మొక్కేముసామి.— రామాభ్యుదయము,

సూసినామేలుబాగెముసేసినాము. — యయాతిచరిత్రము

ఉ. శేరువవాడపిల్లినరిశింపులు తీరతమోయిబోగమ
మ్మోరులయాటసూస్తిరముఁగల దేముడదెంతయిద్దిలో

తీసుప చూసగంటి మరితి త్తినిగుక్కిడకూదువోడికా
లూఠికె మొక్కబుద్ధవునహోయనుమూర్ఖుఁడుచంద్రశేఖరా.

షట్చక్రవర్తి చరిత్రమున నెంత గ్రామ్యమున్నదో కని యెఱుంగుఁడు.

గ్రామ్యముచ్చరింపరానిచో—"ఫుల్చు" కథ యెట్లు చెప్పఁగలము? నీచుఁడు తిట్టిన దుర్భాషలను న్యాయస్థానమందుఁ దెలిపి యెట్లు వానికి దండన సేయిఁతుము? ప్రసక్తివచ్చినచో బాలమత్తాది భాషితములను యథాస్థితముగా నెట్లు తెల్పుదుము?

శిశువు-నానా, తప్పాదాదు. ఓయిబాబో గోయిందగోయింద ఎంతనీలోయి !

పిపిప్రియ సపస్వయం ముముముఖాసవం దేహి మే
తతత్యజ దదుద్రుతం భభభభాజనం కాఞ్చనమ్।
ఇతిస్ఖలితజల్పితం మదవశాత్కురఙ్గీదృశః
ప్రగేహసితహేతవేసహచరీభిరధ్యైయత॥ సరస్వతీకంఠాభరణధృతము.

పిపిప్రియేత్యాదులు అపశబ్దము లేగదా.

"అనిదంప్రథమాశ్శబ్దాః సాధవఃపరికీర్తితాః
తఏవశక్తివైకల్య ప్రమాదాలసతాదిభిః
అన్యథోచ్చారితాఃపుమ్భిరపశబ్దాఇతీరితా." హరి.

"హసితహేతవే" అనుపలుకుం దిలకింపుఁడు

ఉదాహరణార్థము. 'అద్దాచెప్తాన్' 'చంపేసి' అని ప్రయోగించిన పూర్వపక్షవాదులకు తత్ప్రయోగప్రయుక్తమైన ప్రత్యవాయ మెట్లు తప్పును? ఆగ్రామ్యము లేక వారికిని ఈవాదవ్యవహారము నిర్బాధము కాలేదు గదా? అప్పకవి చెప్పిన "వ్యవహారహాని" యనుమాట నిట ననుసంధానము చేయుఁడు

సంస్కృతరూపకముల ప్రాకృతము సంస్కృతగ్రామ్యమే కదా.

భరతముని, XVII.

ఏవన్తుసంస్కృతంపాఠ్యం మయాప్రోక్తంసమాసతః
ప్రాకృతస్యతుపాఠ్యస్య సంప్రవక్ష్యామిలక్షణమ్
ఏతదేవవిపర్యస్తం సంస్కారగుణవర్జితమ్
విజ్ఞేయంప్రాకృతంపాఠ్యం నానావస్థాన్తరాత్మకమ్

[సంస్కారగుణవర్జిత మ్మనుటయె గ్రామ్యమనుట. "సంస్కారార్థో నియమోఽనియమాద్గ్రామ్యం హియత్త్వపభ్రంశః" అని నన్నయ.]

త్రివిధంతచ్చవిజ్ఞేయం నాట్యయోగే సమాసతః
సమానశబ్దంవిభ్రష్టం దేశీమత్యథాపివా.
కమలామలరేణుతరఙ్గలోల సలిలాదివాక్యసంపన్నమ్
ప్రాకృతబన్ధేష్వేవం సంస్కృతమపియోగముపయాంతి.
యేవర్ణాస్సంయుక్తా స్స్వరవర్ణాన్తనుతాంచాపి
గచ్ఛన్తిపదన్యస్తాస్తే విభ్రష్టా ఇతిజ్ఞేయాః.

ఇటువెంబడి కొన్ని ప్రాకృతశబ్దములును కొన్నివర్ణవిపర్యాస సూత్రములును చెప్పఁబడియున్నవి. అందువలన, ప్రాకృతమున కప్పటికి లక్షణములు లేనట్లు ఊహనీయమైయున్నది. ఇందువలన, 'ప్రాకృతాదులు సలక్షణభాషలుగాన ప్రయోగింపఁబడినవి' అనువాద మపాస్తము.

ఏవమేతత్తువిజ్ఞేయం ప్రాకృతంసంస్కృతంతథా
అతఊర్ధ్వంప్రవక్ష్యామి దేశభాషావికల్పనమ్.
భాషాచతుర్విధాజ్ఞేయా దశరూపేప్రయోగతః
సంస్కృతంప్రాకృతంచైవ యత్రపాఠ్యంప్రయుజ్యతే.
అతిభాషార్యభాషాచ జాతిభాషాతథైవచ
తథాజాత్యన్తరీచైవ భాషానాట్యేప్రకీర్తితా.
అతిభాషాతుదేవానా మార్యభాషాతుభూభుజామ్

సంస్కారపాఠ్యసంయుక్తా సమ్యగ్గ్రామప్రతిష్ఠితా.
వివిధాజాతిభాషాచ ప్రయోగేసముదాహృతా
మ్లేచ్ఛశబ్దోపచారాచ భారతంవర్షమాశ్రితమ్.

వారివారి గ్రామ్యము ప్రయోగింపవలసినదని భావము

ఏలయింతప్రయాస, సంస్కృతమాత్రమునం దనియరాదా, యనిన,--

యోథజాత్యన్తరీభాషా గ్రామారణ్యపశూద్భవా
నానావిహఙ్గజాచైవ నాట్యధర్మీప్రయోగజా.

పశువిహంగభాషలుకూడ గ్రామ్యములంట, మనుష్యులగ్రామ్యము గ్రామ్యముకాకుండునా?

జాతిభాషాశ్రయంపాఠ్యం ద్వివిధంసముదాహృతం
ప్రాకృతంసంస్కృతంచైవ చాతుర్వర్ణ్యసమాశ్రయమ్.
ధీరోద్ధతేధీరలలితే ధీరోదాత్తేతథైవచ
ధీరప్రశాన్తేచతథాపాఠ్యం యోజ్యన్తుసంస్కృతమ్.
ఏషామేవతుసర్వేషాం నాట్యకానాం ప్రయోగజమ్
కస్మైరవ్యపదేశేన ప్రాకృతం తుప్రయోజయేత్.
ఐశ్వర్యేణప్రమత్తస్య ఐశ్వర్యేణప్లుతస్యచ
దారిద్ర్యేణప్రమత్తస్య దారిద్ర్యేణప్లుతస్యచ
ఉత్తమస్యాపిబ్రువతః ప్రాకృతంసంప్రయోజయేత్.
వ్యాజలిఙ్గప్రతిష్ఠానాం శ్రమణానాంతపస్వినామ్
భిక్షుచక్రచరణానాం ప్రాకృతంసంప్రయోజయేత్.
బాలేగదోపసృష్టేచ స్త్రీణాంచప్రకృతౌతథా
నీచేమత్తేసలిఙ్గేచ ప్రాకృతంపాఠ్యమిష్యతే.
పరివ్రాణ్మునిశాక్యేషు వాక్యేషుశ్రోత్రియేషుచ
ద్విజాయేచైవ లిఙ్గస్థాః సంస్కృతంతేషుయోజయేత్
రాజ్ఞశ్చగణికాయాశ్చ శిల్పకార్యాస్తథైవచ

కాలావస్థాన్తరకృతం యోజ్యంపాఠ్యంతుసంస్కృతమ్.
నృపపత్న్యాశ్చ భవేత్పాఠ్యం సంస్కృతంద్విజసత్తమాః
క్రీడార్థంసర్వలోకస్య ప్రయోగస్యసుఖాశ్రయమ్.
కలాభ్యాసాశ్రయంచైవ పాఠ్యం వేశ్యాసుసంస్కృతమ్.
కాలోపచారజ్ఞానార్థం క్రీడార్థంపార్థివస్యతు
నిర్దిష్టంశిల్పకార్యాస్తు నాటకేసంస్కృతంవచః.

ఇట్లు వేశ్యాశిల్పకారికలకు ఔచిత్యముచేతనే సంస్కృతము పెట్టితిమని భరతమహాముని దండోరా వేయుచుండఁగా, "స్త్రీశూద్రాదులు సంస్కృత ముచ్చరింపరాని హేతువుచే వారికి ప్రాకృతము పెట్టఁబడినది" అనుట సరిగాదు

ఆమ్నాయసిద్ధంసర్వాసాం శుభమప్సరసాంభవః
సంసర్గాద్దేవతానాంవై తద్ధిలోకోఽనువర్తతే.
ఛన్దతః ప్రాకృతంపాఠ్యం స్మృతమప్సరసాంభువి
మానుషీణాన్తుకర్తవ్యం కారణార్థవ్యపేక్షయా.
నబర్బరకిరాతాన్ధ్ర ద్రవిడాద్యాసుజాతిషు
నాట్యయోగేతుకర్తవ్యం కావ్యంభాషాసమాశ్రయమ్.
జాతిష్వేతాసుసర్వాసు శుద్ధాసుచద్విజోత్తమాః
శౌరసేనీంసమాశ్రిత్య భాషాకార్యాతునాటకే.
అథవాఛన్దతఃకార్యా దేశభాషాప్రయోక్తృభిః.

దీనివలన మ్లేచ్ఛాదులభాషలు ప్రసక్తించినపుడు వానిని సాక్షాత్తుగా ప్రయోగింపరాదనియు, మన గ్రామ్యమునే మార్పులొనర్చి వారి భాషవలె చేయవలయుననియు, నెఱుంగనగునుగదా. ఆంధ్రమందు అట్లు ప్రసక్తించినపుడు మనపెద్దలు అన్యభాషా శబ్దోపచారముగా రచించియున్నారు. శ్రీకాళహస్తి మహాత్మ్యములో ధూర్జటి:—

సీ. బిజమాడు దేవరనిజకృపామహిమఁజె న్నారునాయిల్లుబిడారునీకు
నాకునీపాదార్చనము సేయనడలింగ మూర్తి సేకురెవచ్చిమూర్తమాడి
యొడయచిత్తేశనాఁయునికినీమజ్జన మాడుశివార్చనమాడ బేకు
విచ్చేయుఁడిదిబూవెనీడియం బందుకో జంగమస్వామినాసదనమునకు

గీ నోగిరఁబులుమంచిమేలోగిరమున
నావంటిచెదఁబదఁడుమీ రారగింపఁ
బ్రతిదినంబునుజంగమార్చనములేక
తనువుపడనొల్లరూపకందర్పయనఁగ.

అప్పకవి—

క. నీతంబని దేశీయము
జాతీయంబును వచించు సమయమున నిజ
ఖ్యాతల భాషాకృతులను
ఖ్యాతిగ మ్లేచ్ఛోక్తులాదిగాఁ గూర్తురజా.

క. క్షితి మ్లేచ్ఛభాష శ్రుతిగ
ర్హితమగు నట్లయిన నీధరిత్రి నిదానిఁ
మతిరోసి విడువఁగూడదు
సతతము వ్యవహారహాని సంధిలుకతనఁ.—

అని సూత్రించి పై "బిజమాడు" సీసమునే యుదాహరించినాఁడు.

ఏలయింత ప్రయాస, ఇన్ని భాషల రచింపనేల, భేదములను జ్ఞప్తి యుంచుకొని రచించుట కడుం బ్రయాసముగాదా, ఏల కవుల నిట్లువేఁపుట? యనిన:—

నానా దేశసముత్థం హి కావ్యంభవతినాటకే.
మాగధ్యవన్తిజా ప్రాచ్యా శూరసేన్యర్ధమాగధీ
బాహ్లీకీదాక్షిణాత్యాచ సప్త భాషాః ప్రకీర్తితాః.
మాగధీతునరేన్ద్రాణా మన్తఃపురనివాసినామ్

చేటానాంరాజపుత్త్రాణాం శ్రేష్ఠినాంచార్ధమాగధీ
ప్రాచ్యావిదూషకాదీనాం ధూర్తానామప్యవన్తిజా
నాయికానాంసఖీనాంచ శూరసేనావిరోధినీ.
యోధ నాగరకాదీనాం దాక్షిణాత్యాథదీవ్యతామ్
బాహ్లీకభాషోదీచ్యానాం ఖసానాంచస్వదేశజా.
శబరాణాంశకాదీనాం తత్స్వభావశ్చయోగణః
శకారభాషాయో_క్తవ్యా చణ్డాలీపుల్కసాదిషు.
అఙ్గారకారవ్యాధానాం కాష్ఠయన్త్రోపజీవినామ్
యోజ్యాశబరభాషాతు కించి ద్వానౌకసీతథా.
గవాశ్వాజావిరోష్ట్రాదిఘోషస్థాననివాసినామ్
ఆభీరో_క్తిఃశాబరీ వా ద్రావిడీద్రవిడాదిషు
సురఙ్గాఖనకాదీనాం సౌణ్డీకారాగ్రరక్షిణామ్
వ్యసనేనాయకానాంస్యా దాత్మరక్షాను మాగధీ
నబర్బరకిరాతాన్ధ్ర ద్రవిడాద్యాసుజాతిషు
నాట్యప్రయోగేక_ర్తవ్యం కావ్యంభాషాసమాశ్రయమ్.

చెంచులు, గొల్లలు, చండాలురు, ఆటవికులు, సిపాయిలు, జూదరులు, బొగ్గుచేయువారు, వేటకాండ్రు, గుఱ్ఱపువాండ్రు, ఒంటెలవాండ్రు, ఉప్పరలు—ఇట్టివారికి వారివారిభాషలు ప్రయోగింపుమని యిటనాదేశము. ఇట్టి విభాషాభేదములను సయితము మహర్షి యెంతయక్కఱతో నుపదేశించినాఁడో యరయుఁడు. ఈభాషయందుమాత్రము జాతిభేదములకు విభాషాభేదములు అక్కఱలేదా? అన్నిటికినివ్యాకృతమే పెట్టినచో భేదము లలవడునా ? అజ్ఞాతములైన దూరదేశభాషలవలె శౌరసేనిని మార్చుకొనుప్రకారములరయుఁడు. అట్లే మనము మ్లేచ్ఛాదిభాషలవలె మనగ్రామ్యమునే ప్రస_క్తింబట్టి మార్చుకొనవలయును.

గఙ్గాసాగరమధ్యేతు యేదేశాస్సంప్రకీ_ర్తితాః
ఏకారబహులాంతేషు భాషాంతజ్జ్ఞఃప్రయోజయేత్.

విన్ధ్యసాగరమధ్యేతు యేదేశాస్సంప్రతిమాగతాః
నకారబహుళాంతేషు భాషాంతజ్ఞః ప్రయోజయేత్.

సురాష్ట్రావన్తిదేశేషు వేత్రవత్యుత్తరేషుచ
యేదేశాస్తేషుకుర్వీత చకారబహుళామిహ.
హిమవత్సిన్ధుసౌవీరా న్యేచదేశాస్సమాశ్రితాః
ఉకారబహుళాంతజ్ఞ స్తేషుభాషాంప్రయోజయేత్.

చర్మణ్వతీనదీపారే యేచార్బుదసమాశ్రితాః
తకారబహుళాంనిత్యం తేషుభాషాంప్రయోజయేత్.
ఏవంభాషావిధానస్తు కర్తవ్యంనాటకాశ్రయమ్
అత్రనోక్తంమయాయచ్చ లోకాద్గ్రాహ్యంబుధైస్తుతత్.

"లోకాద్గ్రాహ్యమ్"—లక్షణాత్, వ్యాకరణాత్, అనలేదుగదా! ఇందువలన బర్బరాదిభిన్నములైన యీ దేశభాషలెల్ల గ్రామ్యములనియు, లక్షణహీనములనియు, వీనిని చక్కఁగ నెఱింగినవారు అట్లే ప్రయోగింపవలయుననియు, ఎఱుంగనివారు శౌరసేనిని ఉక్తప్రకారమున మార్చుకోవలయుననియు, నాదేశము. ఈమర్యాదచే, ఆంధ్రరూపకములయందును గ్రామ్యభేదములం బ్రయోగించుట యావశ్యకమనియు, అందులకు లోకమే ప్రమాణముగాని లక్షణగ్రంథములనావశ్యకములనియు, జాత్యాదిభేదములను గ్రామ్యభాషాభేదములచే నిర్వహించుట యత్యంతావశ్యకమనియు, స్పష్టముగదా.

అగుఁగాక:—ప్రతిషేధవచనములకు అవకాశమెక్కడ? కలవుగదా పెక్కులు ప్రతిషేధోక్తులు, ఈ క్రింది వికృతివివేకకారికలం గనుఁడు,—

తదల్పమపినోపేక్ష్యం కావ్యేదుష్టంకథంచన
స్యాద్వపుస్సుందరమపి శ్విత్రేణైకేనదుర్భగమ్.
గౌర్గౌః కామదుఘాసమ్యక్ప్రయుక్తాస్మర్యతేబుధైః
దుష్ప్రయుక్తాపునర్గోత్వం ప్రయోక్తుస్సైవశంసతి.

శ్రుతేఽపశబ్దే ప్రోక్తేవా ప్రమాదాత్పాణినిం స్మరేత్,
అథవా ఫణినామీశం చింతయేత్సహస్రశో బుధః.
ప్రాకృతే షడ్విధే చాపి వాల్మీకిం వా మహేశ్వరమ్
ధ్యాయేదత్ర తు మామేవ స్మరేత్పణ్డితసమ్మతః.
సమ్మూలత్వాచ్చ రూఢత్వాద్గృహీతత్వాచ్చ సాధుభిః
నాపభ్రంశత్వమేతస్యా నియమాభావతస్తుతత్.
నివారణాయ తస్యైవ ప్రవృత్తిర్విదుషామభూత్
కవిత్వే పాత్రితం దోషం నైవకించిత్సహామహే
కామం సర్వోప్యలంకారో రసమర్థే నిషిఞ్చతు
తథాప్యగ్రామ్యతైవైనం భారం వహతి భూయసా —

అని మదీయ ప్రతిపక్షవాదులు దృశ్యప్రబంధ నీచపాత్ర గ్రామ్య ప్రతిషేధపరముగా నీపాట మాటిమాటికిం బాడుచున్నారు

ఇది యుపక్రమ పూర్వకముగా నీచపాత్రములకు ప్రయుక్తమైన గ్రామ్యమునకు ప్రతిషేధకముగాదు. "ప్రమాదాత్త" ని యున్నది కనుండు.ఇది ప్రమాదముచే ఉపక్రమహీనముగా ప్రయోగించు నపశబ్దములకు ప్రతిషేధము.

"అగ్రామ్యతైవైనంభారంవహతి" యన్నచో గ్రామ్యమనఁగా నపశబ్దమని పూర్వపక్షులు భ్రమపడిరి. దీనితర్వాతి గ్రంథముం గనుఁడు.

*కన్యే కామయమానం మాం త్వం న కామయసే కథమ్
ఇతి గ్రామ్యోఽయమర్థాత్మా వైరస్యాయైవ కల్పతే.
కామం కన్దర్పచణ్డాలో మయి వామాక్షి నిర్దయః
త్వయి నిర్మత్సరో దిష్ట్యే త్యగ్రామ్యోర్థో రసావహః.
శబ్దేపి గ్రామ్యతాస్త్యేవ సా సభ్యేతర కీర్తనాత్

* చుమ్బనం దేహి మే భార్యే కామచణ్డాలతృప్తయే" అని రసగంగాధరమం దుదాహరణము.

యథా * యకారాదిపదం రత్యుత్సవనిరూపణే.
పదబన్ధానువృత్త్యావా వాక్యార్థ త్వేనవాపునః
దుష్ప్రతీతికరం గ్రామ్యం యథాయాం భవతః ప్రియా
ఖరం ప్రహృత్యవిశ్రాన్తః పురుషోవీర్యవానితి
ఏవమాదీనిశంసన్తి మార్గయోరుభయోరపి.
భగినీభగవత్యాది సర్వత్రైవానుగమ్యతే
పామరాదిప్రయుక్తం య త్తద్గ్రామ్యమభిధీయతే.

ఈ "కామసరోవ్యా" దిప్రబంధ మెచటనుండి యథర్వణా చార్యుఁడు తెచ్చికొనెనో ఆ దండిప్రణీత కావ్యాదర్శముం గనుఁడు దీనియర్థ మచ్చటివ్యాఖ్యలచే స్పష్టమగును. దీనికిని "గ్రామ్యం తత్త ద్వ్యధా సాధు" అను నను శాసనమునకును ఉత్సర్గాపవాద న్యాయకల్ప నము సాధువుగాదు "తత్తద్వ్యధా" అనుటచే సోపక్రమమునకు అను శాసనము, "ప్రమాదాత్" అనుటచే నిరుపక్రమమునకునిషేధము, అని సిద్ధాంతము. పూర్వపక్షుల నిషేధప్రమాణాభాసములు సమాప్తప్రాయ ములే. అనుపక్రమస్థలమందు పెద్దల నిషేధవచనముల నేను చెప్పెదను వినుఁడు.

మహాభాష్యమందు—

తేఽసురాః హేలయో హేలయ ఇతి కుర్వన్తః పరాబభూవు స్తస్మా ద్బ్రాహ్మణేన నమ్లేచ్ఛితవై నాపభాషితవై। మ్లేచ్ఛోహవా ఏష యదపశబ్దః। మ్లేచ్ఛామాభూమేత్యధ్యేయం వ్యాకరణమ్॥

ఏకైకస్యశబ్దస్యబహవోఽపభ్రంశాః।తద్యథాగౌరిత్యస్య గావీగోణీ గోతాగోపోతలికే త్యేవమాదయోఽపభ్రంశాః॥

సమానేచార్థేశాస్త్రాన్వి తోఽశాస్త్రాన్వితస్య నివర్తకోభవతి। తద్య థా। దేవదత్తశబ్దో దేవదిణ్ణశబ్దం నివర్తయతి న గావ్యాదీ॥—

* ఇది "పీఁకుట" వంటిది.

వీనివలన ప్రాకృతభాష నెఱింగినవారికి ఇట ప్రాకృతశబ్దములే అపభ్రంశములుగా గ్రామ్యములుగా ప్రయోగానర్హములుగా తెల్పఁబడినవని విశదమగును.

"గ్రామ్యంహీయత్త్వపభ్రంశః"

"శాస్త్రేతుసంస్కృతాదన్య దపభ్రంశతయోదితమ్"

కాననే భోజరాజు ప్రాకృతాది ప్రయోగావసరమందు సమాధానముగా అమ్లేచ్ఛితవ్యవ్యవస్థను చెప్పినాఁడు భాష్యమందట్లు ప్రత్యవాయజనకములుగా నపభ్రంశములుగా పేర్కొనంబడిన యాప్రాకృతములనే సుఃడీ నిషేధగ్రహయాళువులు సలక్షణములనియు సలక్షణత్వ కారణముచే దృశ్యప్రబంధములఁ బ్రయుక్తములాయెననియు వాదించుచున్నారు. ప్రతిషేధమునకు విషయము మహాభాష్యముననే చెప్పఁబడియున్నది.—

యదప్యుచ్యతేఆచారేనియమఇతి । యాజ్ఞేకర్మణిసనియమః । ఏవంహి శ్రూయతే । యర్వాణ స్తర్వాణోనామ ఋషయోబభూవుః । ప్రత్యక్షధర్మాణః పరావరజ్ఞాః విదితవేదితవ్యాః అధిగతయాథాతథ్యాః। తే తత్రభవన్తోయద్వానస్తద్వాన ఇతిప్రయోక్తవ్యేయర్వాణస్తర్వాణ ఇతి ప్రయుఞ్జతే । యాజ్ఞేకర్మణిపునర్నాపభాషన్తే । తైఃపునరసురైర్యాజ్ఞేకర్మణ్యపభాషితం తతస్తేపరాభూతాః॥—

యాజ్ఞకర్మయందు ప్రతిషేధము. భోజరాజు మతాంతరసంకలనార్థము "నమ్లేచ్ఛితవ్యంయజ్ఞాదౌ" అని ఆది శబ్దముంబెట్టినాఁడు.

శబ్దకౌస్తుభమందు— .

యాజ్ఞికాఃపఠన్తి । ఆహితాగ్నిరపశబ్దం ప్రయుజ్యప్రాయశ్చిత్తీయాంసారస్వతీమిష్టింనిర్వపేదితి॥—

ప్ర॥ అశ్లీలని, ప్రబంధములందు ఉపక్రమహీనముగా గ్రామ్యము పెట్టవచ్చునా?

ఉ॥ పెట్టఁగూడదని "ప్రమాదాత్" అనుచోటనే తెల్పినాఁడఁగదా. ఆదిశబ్దముచే భోజరాజుకూడ కూడదని తెల్పినాఁడు.

ప్ర॥ అట్లైనని, తత్తజ్జాతి స్వభావ వర్ణనమందు పెట్టుట విరుద్ధముకాదా?

ఉ॥ కాదు అనుకరణప్రభావముచేత నది సురక్షితము.

"అదుష్టతానుకరణేతుసర్వేషామ్।
వక్త్రాద్యౌచిత్యవశాద్దోషోపిగుణఃక్వచిత్॥" మమ్మటుఁడు.

"వక్త్రాద్యౌచిత్యవశాత్త"ను మాటను మఱవకుఁడు

"అనుకారేతుసర్వేషాం దోషాణాంనైవదోషతా." విశ్వనాథకవిరాజు.

రుద్రటకారిక సవ్యాఖ్యావతారిక.—

అథ సర్వేషామేవ శబ్దదోషాణాం విషయవిశేషే సాధుత్వం దర్శయితుమాహ:—

అనుకరణభావమవికల। మసమర్థాదిస్వరూపతోగచ్ఛత్।
నభవతిదుష్టమతాదృ। గ్విపరీతక్లిష్టవర్ణంచ॥

అసమర్థాదిదోషైః ద్విష్టమపిపదంవాక్యం వా పరిపూర్ణం స్వరూపతోనుక్రియమాణం దోషాయనభవతి। యథావికటనితమ్బాయాః పతిమనుకుర్వాణా సఖీప్రాహ:—

కాలేమాషంసస్యేమాసం। వదతిశకాశంయశ్చసకాశమ్।
ఉష్ట్రేలుమ్పతిరంవాషంవా। తస్మైదత్తావికటనితమ్బా॥

శబ్దకౌస్తుభమందు—

అథసాధుత్వాదసాధుతే త్యాగ్రహస్తథాపినక్షతిః। శబ్దస్వరూపపరత్వాత్।అనుకరణానాం సర్వత్రసాధుతాభ్యుపగమాత్। నహి హేలయో హేలయ ఇతిశ్రుతిపాఠోపి ప్రత్యవాయజనకః।శబ్దస్వరూపమాత్రపరా ఏతే భిన్నా ఏవసాధవశ్చేతితుల్యమ్॥ ...అనుకరణానామనుకార్యేణార్థవతాం సర్వత్ర సాధుతాభ్యుపగమాత్.

వార్తికము:

అనుకరణం హి శిష్టాశిష్టాప్రతిషిద్ధేషు యథా లౌకిక వైదికేషు.

భాష్యము.

అనుకరణం హి శిష్టస్య సాధుభవతి; అశిష్టాప్రతిషిద్ధస్య వా నైవ తద్దోషాయ భవతి నాభ్యుదయాయ । యథాలౌకికవైదికేషు। యథాలౌకికేషు వైదికేషుచ కృతాన్తేషు । లోకేతావత్ । య ఏవమసౌ దదాతి య ఏవమసౌ యజతే య ఏవ మసావధీత ఇతితస్యానుకుర్వన్ దద్యాచ్చ యజేత చాధీయీతచ సోఽప్యభ్యుదయేన యుజ్యతే । వేదేపి య ఏవం విశ్వసృజస్సత్రాణ్యధ్యాసత ఇతి తేషామనుకుర్వన్ తద్వత్సత్రాణ్యధ్యాసీత సోఽప్యభ్యుదయేనయుజ్యతే । అశిష్టా ప్రతిషిద్ధంయథా । య ఏవ మసౌ హిక్కతి య ఏవమసౌ హసతి య ఏవమసౌ కణ్డూయతీతి తస్యానుకుర్వన్ హిక్కేచ్చ హసేచ్చ కణ్డూయేచ్చ నైవతద్దోషాయస్యా న్నాభ్యుదయాయ। యస్తుఖల్వేవమసౌ బ్రాహ్మణంహన్తియ ఏమసౌ సురాంపిబతీతి తస్యానుకుర్వన్ బ్రాహ్మణం హన్యాత్ సురాంవాపిబేత్ సోపిమన్యేపతితస్స్యాత్॥విషమ ఉపన్యాసః॥యశ్చైవంహన్తి యశ్చానుహన్తి ఉభౌతౌహతః। యశ్చాపిపిబతి యశ్చానుపిబతి ఉభౌతౌపిబతః।యస్తుఖల్వేవమసౌ బ్రాహ్మణంహన్తి ఏవ మసౌ సురాం వా పిబతీతి తస్యానుకుర్వన్ స్నాతానులిప్తో మాల్యగుణకణ్ఠః కదళీస్తమ్భంఛిన్ద్యాత్ పయోవాపిబేత్ నసమన్యేపతితస్స్యాత్ । ఏవమిహాపి య ఏవమసావపశబ్దం ప్రయుఙ్క్తే ఇతి తస్యానుకుర్వన్నపశబ్దం ప్రయుఞ్జీత సోఽప్యపశబ్దభాక్స్యాత్ । అయంత్వన్యోఽపశబ్ద పదార్థకః శబ్దోయదర్థ ఉపదేశఃకర్తవ్యః । నచాపశబ్దపదార్థకః శబ్దోఽపశబ్దోభవతి।అవశ్యం చైతదేవంవిజ్ఞేయమ్ । యోహిమన్యతేఽపశబ్దపదార్థకః శబ్దోఽపశబ్దోభవతీతి అపశబ్దఇత్యేవ తస్యాపశబ్దస్స్యాత్ । నచైషోఽపశబ్దః ॥

ఇందులకు శబ్దకౌస్తుభము—

యత్తు ద్వితీయప్రయోజన నిరాకరణార్థం వార్తికమ్ । అనుకర

ణంహిశిష్టాశిష్టాప్రతిషిద్ధేష్వితి । తస్యాయమర్థః । శిష్టస్యసాధోరనుకరణంసాధ్వేవ । అశిష్టంచతదప్రతిషిద్ధంచ సాధ్వసాధుబహిర్భూతం టిఘుభాది తస్యానుకరణ మప్యసాధ్వేవేతి। ఇదంతుభాష్యేదూషితమేవ। హేలయో హేలయఇత్యాదీనాం శిష్టపరిగృహీతానా మసాధుతాయాం బీజాభావాత్। నహ్యపశబ్దవాచకత్వమాత్రేణ తథాత్వమ్। అపశబ్ద ఇత్యస్యాప్యసాధుతాపత్తేః । నచప్రకృతివదనుకరణమి త్యనేనాసాధుతాతిదేశః। అశాస్త్రీయస్యాతిదేశాయోగాదితిదిక్ । తస్మా ద్వార్తికకృతా దూషితమపి ద్వితీయప్రయోజనం భాష్యరీత్యాస్థితమ్॥—

భరతమహర్షి మదానుకృతినిట్లు చెప్పుచున్నాఁడు

VII.

త్రివిధస్తుమదఃకార్య స్తరుణోమధ్య స్తథావకృష్టశ్చ
కరణంపఞ్చవిధంస్యా త్తస్యాభినయఃప్రయోక్తవ్యః.
కశ్చిన్మత్తోగాయతి రోదితికశ్చి త్తథాహసతికశ్చిత్
పరుషవచనాభిధాయీ కశ్చి త్క శ్చి త్తథాస్వపితి.
ఉత్తమస త్త్వశ్శేతే హసతిచగాయతిచమధ్యమప్రకృతిః
పరుషవచనాభిధాయీ రోదిత్యపిచాధమప్రకృతిః.
రఙ్గేపిబతఃకార్యా మదవృద్ధి ర్నాట్యయోగమాసాద్య।
కార్యోమదక్షయోవై యః ఖలుపీత్వాప్రవిష్టస్స్యాత్ ॥

సురాపానానుకరణము స్వర్గమిచ్చునఁట! అపశబ్దానుకరణము నరకమునంగూల్చునఁట ! అనుకరణము కూల్పదు.

భూరిభారభరాక్రాన్తః స్కన్ధో బాధతి కింతవ ।
నచైష బాధతే స్కన్ధ స్తవ బాధతి బాధతే ॥

ఇందు తొలి "బాధతి" యేగదా పరిహసింపఁబడుచున్నది, ప్రత్యవాయ జనకంబు నగుచున్నది.

ప్రాకృతములు గ్రామ్యములన మఱికొన్ని ప్రమాణములు

కథాసరిత్సాగరము.

వాక్యమణోరమాతత్ర పఞ్జరస్థైశ్శుకైరపి
ప్రవిశ్యసదదర్శాన్త ర్దేవీంతామ్మన్యుపీడితామ్.
వామహస్తతలన్యస్త విషణ్ణవదనామ్బుజామ్
స్వచ్ఛముక్తాఫలనిభైః పతద్భిర్బాష్పబిన్దుభిః
“జఇవిరహోణసహిజ్జఇ మాణోపరిచజ్జణీఓ తే
విరహోపిఅఅసహిజ్జఇ మాణోపరివడ్ఢణీఓ తే
ఇఅజాణిఊణనిఉణాం చిట్ఠసు ఓలమ్బిఊణఇక్కదరమ్
ఉహాఅతడదిణ్ణపాఓ మజ్ఝణివడిఓధువంవిణిస్సిహిసి”
ఇతీమంద్విపదీఖిణ్ణాం పఠన్తీంసాశ్రుగద్గదమ్.
నిరస్యద్దన్తాంశుహారిణ్యా గిరాపభ్రంశముగ్ధయా
విలోక్యతాంతథాభూతాం కోపేపిచమనోరమాం
ఉపాయయాసలజ్జశ్చ సభయశ్చసభూపతిః

ఇట మహారాష్ట్రీభాషను అనఁగా ఉత్తమప్రాకృతమును అపభ్రంశమని వ్యవహరించియున్నారు, కనుండు.

“ప్రాకృత—నాటకాదౌ ప్రసిద్ధే అపభ్రంశశబ్దభేదే, ప్రాకృతభాషాయాస్సంస్కృతశబ్ద ప్రకృతికత్వాత్ తథాత్వమ్” అని బృహదభిధానము. ‘అపభ్రంశో పశబ్దస్స్యాత్’ అమరుఁడు. ‘సంస్కృతాదపభ్రశ్యతి’ అనిరామాశ్రమి. “శాస్త్రేతుసంస్కృతాదన్య దపభ్రంశతయోదితమ్” అని దండి “సంస్కారార్థోనియమోఽ నియమాద్గ్రామ్యం హియస్త్వపభ్రంశః” అని నన్నయ.

WEBER.

“The more the language of the *grammatically educated* gained on the one hand in purity, and in being purged of every thing not strictly regular, the more foreign did it become on the other hand

to the usage of the majority of the people who were *without grammatical training.* In this way a *refined language* gradually disconnected itself from the *vernaculars,* as more and more the *exclusive property of the higher classes of the people;* the estrangement between the two growing more and more marked, as the popular dialect in its turn underwent further development. This took place mainly under the influence of those aboriginal inhabitants who have been received into the Brahmanical community; who it is true little by little exchanged their own language for that of their conquerors, but not without importing into the latter a large number of new words and of phonetic changes and in particular very materially modifying the pronunciation. This last was all the more necessary, as the numerous accumulations of consonants in the Aryan Bhasha presented exceeding difficulties to the natives; and it was all easier, as there had evidently prevailed within the language itself from an early period, a tendency to clear away these troublesome encumbrances of speech, a tendency to which, indeed *the study of Grammar* imposed a limit so far as the educated portion of the Aryans was concerned, but which certainly maintained itself and by the very nature of the case continued to spread amongst the people at large."

దీనివలన ప్రాకృతము సంస్కృతగ్రామ్యమని విశదము.

మోనియర్ విల్లియమ్సు (Monier Williams)గారు తమ యంగ్ల శాకుంతలావతారికయందు ప్రాకృతభాషలను 'Colloquial Sanskrit' అని వ్యవహరించిరి. 'Colloquial' అనఁగా నేమో బ్రౌనుదొరగారు తమ నిఘంటువులో నిట్లు తెల్పినారు:—Colloquial, adj. సామాన్యమైన, గ్రామ్యమైన;—language రూఢిగావుండేమాటలు, గ్రామ్యభాష, సామాన్యభాష, అనఁగా కావ్యమందు రాని భాష

శంకరపాండురంగ పండితులవారు ఎమ్ ఏ. 'గౌడవహము' అను ప్రాకృతకావ్యము నవతారికయందిట్లు వ్రాసినారు —

"The latter [Prakrit Poets] ... ... had necessarily to study their matter more carefully in order to make up

thereby the deficiencies and the disadvantages attendant upon the use of the *Vulgar Tongues*."

ఇందు "Vulgar tongues" అనుమాటను మఱవకుఁడీ.

ఆగ్రంథమందే మఱల:—

"When we are on this subject we must not forget that only a few of the dialects in which the Prakrit of the ancient days existed, have been *cultivated by being written in by some celebrated poets or authors* and thereby brought to the front, while others which existed side by side with them have been neglected and allowed to die away."

"Cultivated" అనుటచేతను, "Vulgar tougues" అనుటచేతను ప్రాకృతముల గ్రామ్యత్వము లక్షణహీనత్వమును విశదములు

దత్తగారు (Dutt.)—

"This then is a sufficiently clear and definite fact, which is invaluable to the historian of India. We know the *spoken tongue of the Vedic age*, which has been preserved in the simplest and most beautiful hymns of the Rig Veda. We know the spoken tongue of the Epic Age, which has been preserved in the prose Brahmanas and Aranyakas. After 800 B. C., there was a growing *divergence between the spoken and the written tongue*. Learned Sutras were composed in the old *Grammatical Sanskrit*, while *the people spoke* and Gautama preached in the 6th century B. C., in a somewhat simpler aud more fluent language. What that language was we know from the edicts of Asoka, for the spoken tongue could not have changed very much from 477 B. C., when Gantama died, to 260 B. C., when Asoka reigned. *The spoken language* of the third or Rationalistic Period, was an early form of *Pali*, by whatever names (*Magadhi &c.*) Antiquarians may choose to call it. And varieties of this language continued to be the spoken tongue of Northern India during the 4th or Buddhist Period.

"In the fifth or the Puranic Period the *Pali* had been considerably altered and *formed into the different Prakrit dialects which we find in the dramas of this period*. The grammatical

forms of the Prakrit differ more widely from the Sanskrit than those of the Pali, and historically too, we know that *the spoken language of Kalidasa's heroins was later than the spoken language of Asoka*"

ఇట నిట్లు మార్పులుచెప్పుటచే ప్రాకృతము లక్షణబద్ధము కాదని తెలియుచున్నది.

కాళిదాసుని కాలముంగూర్చి వీబరు (Weber) ఇట్లు తెల్పుచున్నాఁడు —

"The form in which the popular dialects appear, and which as compared with the inscriptions of Piadasi, is extraordinarily degraded, not unfrequently coinciding with the present form of the vernaculars, brings us down to a period at any rate several centuries after Christ."

దీనివలన రూపకములందలి ప్రాకృతము ఆయాకాలపు సంస్కృత గ్రామ్యమని విశదముగదా.

"ప్రాకృతవ్యాకరణస్య నిష్పన్నత్వేపి తస్యాదన్యభాషామధ్యే ప్రయోగో గ్రామ్యత్వమ్"—కవిశిరోభూషణము

దీనివలనను ప్రాకృతము సంస్కృతగ్రామ్యమని స్పష్టపడుచున్నది.

మఱియు దీనినిగూడ నరయుఁడు:—హృషీకేశ శాస్త్రిగారు తమ ప్రాకృత వ్యాకరణావతారిక యందిట్లు వ్రాసియున్నారు.

"Lalla in his commentary on Mrichchakati says:— కేషాంచిన్మతే చ తస్రోభాషాః । శౌరసేన్యవన్తిజా ప్రాచ్యామాగధ్యః । కేషాంచిన్మతే, మాగధ్యవన్తిజా ప్రాచ్యా శౌరసేన్యర్ధమాగధీ । బాహ్లీకీదాక్షిణాత్యాచ సప్తభాషాః ప్రకీర్తితాః ॥ It is obvious from the above that the number of Prakrita dialects increased gradually and *not all at once*."

ఆగ్రంథముననే:—

"Whether the pure Sanskrit Language remained a spoken dialect for any length of time even in its native land, the Brahmavarta, seems to be open to question. But that the learned and

"Even when the *reality* had ceased to exist" అనుటచే నీభాషలనెల్ల సాయంగ్రామ్యజనులు భాషించుచుండిరనియు ఆహేతువుచే నవి వారివారికి రూపకములం బ్రయుక్తమాయెననియు విశదము. మఱియు ఈభాషలు అంతరించిన యనంతరము సయితము భాషాభేదానిర్వహణము దోషముగాను, కావ్యత్వభంజకముగాను, లాక్షణికులు తలంతురని హృషీకేశపండితులు వ్రాసిన వ్రాతను మదింజేర్పుఁడు.

భరతముని ప్రకరణలక్షణమునం జెప్పిన నియమముం గనుఁడు.—

XVII.

యది వా ప్రకరణయుక్త్యా వేశకులస్త్రీకృతోపచారం స్యాత్ ।
అవికృతభాషాచారం తత్రతు పాఠ్యం ప్రయోక్తవ్యమ్॥

ఇందు "అవికృతభాషాచారమ్" [భాషాచారములు మార్పక] అను విశేషణము పూర్వోక్తమయిన 'reality' అనుమాటతోఁ దులఁదూఁగుచున్నది.

కథాసరిత్సాగరములోని యీ 'మోదకైస్తాడయ' కథను వినుఁడు:-

అథైకా తస్య మహిషీ రాజ్ఞః స్తనభరాలసా
శిరీషసుకుమారాఙ్గీ క్రీడన్తీక్లమమభ్యగాత్.
సాజలైరభిషిఞ్చన్తం రాజానమసహా సతీ
అబ్రవీన్మోదకైర్దేవ పరితాడయమామితి.

కాన్రాజా ద్రుతమానాయయద్బహూన్.
జ్ఞీ పునరేవమభాషత
త్ర మోదకానాంజలాన్తరే
ంమా మిత్యుక్తం హిమచూతవ.
గాసి మాశబ్దోదకశబ్దయోః
మూర్ఖస్త్వం కథమీదృశః.
గజ్ఞ్యా శబ్దశాస్త్రవిదాన్నృపః
గ్లజా క్రాన్తో ఝుగిత్యభూత్.

... ...

తతోహమవదంరాజన్ వర్షైర్ద్వాదశభిస్సదా
జ్ఞాయతేసర్వవిద్యానాం ముఖంవ్యాకరణంనరైః.
అహంతుశిక్షయిష్యామిత్వాం వర్షషట్కేనతద్విభో.
శ్రుత్వైతత్సహసాసేర్ష్యం శర్వవర్మాకిలాబ్రవీత్.
సుఖోచితోజనఃక్లేశం కథం కుర్యాదియచ్చిరమ్.
తదహంమాసషట్కేన దేవత్వాంశిక్షయామితత్.
శ్రుత్వైతదసంభావ్యం తమవోచమహంరుషా
షడ్భిర్మాసైస్త్వయాదేవః శిక్షితశ్చేత్తతోమయా.
సంస్కృతంప్రాకృతంతద్వత్ దేశభాషాచసర్వథా
భాషాత్రయమిదంత్యక్తం యన్మనుష్యేషుసంభవేత్.

అవిద్వాంసుఁడైన శాతవాహనుఁడు దేవియొక్క సంస్కృత భాషితమును [సంధివెలిగానేనియు] గ్రహించెననుట చేతను, ప్రాకృత దేశభాషలు రెండే ఇంకనుండిన వనుటచేతను, రాజు ప్రాకృతభాషి యనియు తదీయప్రాకృతము సంస్కృత గ్రామ్యమనియు విశదముగదా.

ముద్రారాక్షసములో పాములవాఁడొకండు ప్రాకృతకవి.

ఈ రుద్రటకారికా తద్వ్యాఖ్యలం గనుఁడు:—

ప్రాకృతసంస్కృతమాగధ పిశాచభాషాశ్చ శూరసేనీచ।
షష్ఠోఽత్రభూరిభేదో దేశవిశేషాదపభ్రంశః॥

సకలజగజ్జన్తూనాం వ్యాకరణాదిభిరనాహితసంస్కారః సహజో వచనవ్యాపారః ప్రకృతిః తత్రభవంసైవవా ప్రాకృతమ్। 'ఆరిసవఅణేసిద్ధం దేవాణం అద్ధమాగహావాణీ' ఇత్యాదివచనాద్ వా ప్రాక్పూర్వంకృతంప్రాకృతమ్। బాలమహిళాదిసుబోధం సకలభాషానిబన్ధనభూతం వచనముచ్యతే। మేఘనిర్ముక్తజలమివైకస్వరూపమ్। తదేవచ దేశవిశేషాత్సంస్కారకరణాచ్చ సమాసాదితవిశేషంసత్ సంస్కృతాద్యుత్తరవిభేదా నాప్నో

తి। పాణిన్యాదివ్యాకరణోదిత శబ్దలక్షణేనసంస్కరణా త్సంస్కృతముచ్యతే। తథాచప్రాకృతభాషైవ కించిద్విశేషలక్షణాన్మాగధికాభణ్యతే।... ......తథాప్రాకృతమేవ కిఞ్చిద్విశేషాత్పైశాచికమ్।.........శౌరసేన్యపిప్రాకృతభాషైవ।......తథా ప్రాకృతమేవాపభ్రంశః। సచాన్యైరుపనాగరాభీరగ్రామ్యత్వభేదేన త్రిధోక్తః। తన్నిరాసార్థముక్తం భూరిభేద ఇతి। కుతః దేశవిశేషాత్ కారణాత్। తస్యచలక్షణంలోకాదేవ సమ్యగవసేయమ్.

ఇట "లోకాదేవ" యనుమాట వరహాలమూటగదా. ఇందువలన అపభ్రంశము రూపకములందు ప్రయోక్తవ్యమగుటకు వ్యాకరణశాస్త్ర పరిష్కారము హేతువుగాదని విశదముగదా. ఇది గ్రామ్యమయ్యును కవిప్రయోగానర్హమయ్యును రూపకమర్యాదంబట్టి పాత్రోచితముగా ప్రయోక్తవ్యమాయెననం బ్రమాణముం గనుఁడు:—

షడ్భాషాచన్ద్రిక.

అపభ్రంశస్తుభాషాస్యా దాభీరాదిగిరాంచయః
కవిప్రయోగానర్హత్వా న్నాపశబ్దస్సతుక్వచిత్.

తథాచోక్తం దణ్డినైవ:—

ఆభీరాదిగిరఃకావ్యే ష్వపభ్రంశఇతిస్మృతా
శాస్త్రేతుసంస్కృతాదన్య దపభ్రంశతయోదితమ్.
అపభ్రంశస్తుచణ్డాల యవనాదిషుయుజ్యతే
నాటకాదావపభ్రంశ విన్యాసస్యాసహిష్ణవః
అన్యేచణ్డాలకాదీనాం మాగధ్యాదిప్రయుఞ్జతే

ఈప్రకరణమువలన, అపభ్రంశముచే మడిచెడు నన్నసీరసులు పూర్వంబునుండిరనియు దణ్డ్యాచార్యప్రభృతిరసజ్ఞులు వారిని దండించి ఆభాషను రూపకములందు నెక్కొల్పిరనియునుంగూడ విశదము. అటు తర్వాత దానికిం గలిగినవైభవముంగనుఁడు:—అపభ్రంశమహాకావ్యము

నీచపాత్రగ్రామ్యము జాత్యలంకారము.

మహాభారత సేతుబంధములవెంబడి పరిగణితమైయున్నది.

సాహిత్యదర్పణము:—

అస్మిన్నార్షేపునస్సర్గా భవన్త్యాఖ్యానసంజ్ఞకాః.
అస్మిన్=మహాకావ్యే, యథామహాభారతమ్.
[సేతుబన్ధాదిక మిట నుక్తము.]
అపభ్రంశనిబన్ధేస్మిన్ సర్గాః కడబకాభిధాః
తథాపభ్రంశయోగ్యాని ఛన్దాంసివివిధాన్యపి.
యథాకర్ణపరాక్రమః

ఇందులకు బాలెంటైనుగారి పరిణామానువాదము:—

TEXT.

A great poem in a Corrupt dialect (Apbhramsa).

No 562. The Cantos belonging to a great poem written in any of the *Corrupt dialects* (Apabhramsa) are styled Kadavakas. A variety of Metres befitting the *Corrupt dialects* are employed in it.

COMMENTARY.

The Karna Parakrama or the Valour of Karna is an instance.

ఈగ్రామ్యప్రయోగమందు అసాధుత్వాభావమాత్రముగాక గుణత్వముఃకూడ చెప్పఁబడియున్నది.

"అధమప్రకృత్యుక్తిషుగ్రామ్యోగుణః" అని కావ్యప్రకాశ.
"అధమతా ప్రకాశనస్యైవోద్దేశ్యత్వాద్గుణత్వమ్" అని టీక.

ఇట, కారికోక్తమైన యీగ్రామ్యము అపశబ్దరూపమయినది గాకపోయినను, అధమప్రకృతికత్వము అధమతాప్రకాశనోద్దేశ్యకత్వము ను రెంటికి సమముగాన, అపశబ్దరూపగ్రామ్యమునకును అన్యగ్రామ్యోక్తగుణత్వము న్యాయలబ్ధము.

ఈగ్రామ్యప్రయోగము గుణముఃమాత్రముగాక అలంకారము గూడనని భోజమహారాజు అనుశాసించియున్నాఁడు:—

శబ్దాలంకారసంజ్ఞాస్తే జ్ఞేయా జాత్యాదయో బుధైః
జాతిర్గతిరీతివృత్తి చ్ఛాయాముద్రోక్తియుక్తయః
చతుర్వింశతిరిత్యుక్తాః శబ్దాలంకారజాతయః
అథాసాంలక్షణాంసమ్యక్సోదాహరణముచ్యతే.
తత్రసంస్కృతమిత్యాదిః భారతీరీతితిష్యతే
సాత్యౌచిత్యాదిభిర్వాచా మలంకారాయజాయతే.

టీక॥ ననుశబ్దేన సంస్కృతాద్యన్యతమేనభవితవ్యమ్ । తతోఽత్రకవేః శక్తివ్యుత్పత్త్యోరంశః యేనాలంకారతాస్యాదిత్యత ఆహ। సేతి। ఔచిత్యోత్కృష్ట ఏవాలంకారః । అస్తిచసంస్కృతాదేరపి తథా భావ ఇతి భావః॥

సంస్కృతేనైవకేప్యాహుః ప్రాకృతేనైవకేచన
సాధారణ్యాదిభిఃకేచి త్కేచనమ్లేచ్ఛభాషయా.

టీక॥ యద్యపి అర్థౌచితీపూర్వందర్శయితుముచితా తథాపిప్రాధాన్యమావేదయితుమ్ పృథక్త్వౌచితీమాహ । సంస్కృతే నైవేతి॥

నమ్లేచ్ఛితవ్యంయజ్ఞాదౌ స్త్రీషునాప్రాకృతంవదేత్
సంకీర్ణంనాభిజాతేషు నాప్రబుద్ధేషుసంస్కృతమ్.

టీక॥ విషయౌచితీమాహ। నమ్లేచ్ఛితవ్యమిత్యాది । మ్లేచ్ఛనమపశబ్దః, ప్రాకృతం సంస్కృతభవమ్ । అభిజాతః శుద్ధాన్వయః।

దేవాద్యాస్సంస్కృతంప్రాహుః ప్రాకృతంకిన్నరాదయః
పైశాచాద్యంపిశాచాద్యాః మాగధంహీనజాతయః.

టీక॥ అథకేసంస్కృతాద్యుచితవక్తార ఇత్యత ఆహ । దేవాద్యా ఇతి । ఆదిగ్రహణేన ఋషిభూమిపతిప్రభృతయః।

సంస్కృతేనైవకోప్యర్థః ప్రాకృతేనైవచాపరః
శక్యోరచయితుంకశ్చి దపభ్రంశేనజాయతే.

టీక॥ వాచ్యౌచిత్యందర్శయతి । సంస్కృతేనైవేతి । యథాహి దేవతాస్తుత్యాదౌ సంస్కృతం ప్రగల్భతే న తథా ప్రాకృతాది । యథాసూక్ష్మవస్తుస్వరూపోట్టఙ్కనే ప్రాకృతస్యసౌష్ఠవం నతథాసంస్కృతాదేరిత్యాది।

నాత్యన్తంసంస్కృతేనైవ నాత్యన్తందేశభాషయా
కథాంగోష్ఠీషుకథయఁల్లోకేబహుమతోభవేత్.

టీక॥ విషయౌచిత్యమేవ క్వచిద్విశేషే కాన్తిప్రకర్షమర్పయతీత్యాహ । నాత్యన్తమితి । సమానబుద్ధిశీలవయసాం వినోదార్థమాసనబన్ధో గోష్ఠీ।

శృణ్వన్తిలటభంలాటాః ప్రాకృతంసంస్కృతద్విషః
అపభ్రంశేనతుష్యన్తి స్వేననాన్యేనఘుర్జరాః.

టీక॥ దేశౌచిత్యమాహ । శృణ్వన్తీతి । లటభం మనోజ్ఞం । స్వేన ఘుర్జరజాతీయేన।

కేఽభూవన్నాఢ్యరాజస్య రాజ్యేప్రాకృతభాషిణః
కాలేశ్రీసాహసాఙ్కస్య కేనసంస్కృతభాషిణః.

టీక॥ సమయౌచిత్యందర్శయతి । కేఽభూవన్నితి । ఆఢ్యరాజః శాలివాహనః । సాహసాఙ్కో విక్రమాదిత్యః । గ్రన్థకర్తృపూర్వజతయా శ్రీపదమ్।

గిరఃశ్రవ్యాదివ్యాఃప్రకృతి మధురాఃప్రాకృతధురాః
సుభవ్యోఽపభ్రంశఃసరసరచనంభూతవచనమ్।
విదగ్ధానామిష్టే మగధమథురావాసిభణితి
నిబద్ధాయస్తేషాం సఇహకవిరాజోవిజయతే॥

టీక॥ ప్రతిభార్థప్రాణనా జీవద్వర్ణనా నిపుణోహి కవిః । సఏవహి సర్వపథీనతా దృగుక్తిసిద్ధిసంపన్నః కవిరాజః। అతఏవ విజయతే సకలలోకశాస్త్రవచన నిర్మాతృభ్యః ప్రకర్షేణవర్తత ఇతి॥

శుద్ధా సాధారణీచైవ సఙ్కీర్ణానాన్యగామినీ
అపభ్రష్టేతిసాచార్యైర్జాతిష్షోఢానిగద్యతే.

టీక॥ తాసు ఉత్తమపాత్రప్రయోజ్యాసంస్కృతజాతిః శుద్ధాయథా। ఉన్నమితైకభ్రూలతమిత్యాది। మధ్యమపాత్రప్రయోజ్యా ప్రాకృతజాతిశ్శుద్ధాయథా। తుజ్ఝణ ఆణే ఇత్యాది.

[ఇక్కడ వరుసగా మాగధికాపైశాచీ శౌరసేన్యపభ్రంశముల శుద్ధజాతు లుదాహరింపఁబడియున్నవి.]

ప్రాయికంచైతత్ । తేనకవేరభిప్రాయశక్త్యాదిభ్యఃసర్వా అపిసర్వప్రయోజ్యాభవన్తి.

టీ ॥ ....యత్ర వా* ప్రబన్ధౌచితీపరవశాః సంస్కృతాపజాతయోవిపర్యస్యన్తే । యథాచసర్గబన్ధాదౌమధ్యమాదేరపి సంస్కృతమేవ।ఖణ్డకథాపరకథాదౌ ఉత్తమాదేరపిప్రాకృతమేవ। బృహత్కథాదౌపైశాచమేవ। వస్తుబన్ధాదౌ అపభ్రంశ ఏవేతి । † తత్రసంధిసంధ్యఙ్గ ఘటనాసౌష్ఠవేన రసఃపుష్యతీతి భరతమునిప్రభృతీనామతిప్రకాశ ఏవ పన్థాః॥

మధ్యమపాత్రభూమికాస్థోత్తమపాత్రప్రయోజ్యా సంస్కృతప్రాకృతయోస్సాధారణీయథా । సరళే ఇత్యాది.

[ఇక్కడ యిట సంస్కృతపైశాచికల సాధారణి లోనుగా నుదాహరింపఁబడియున్నవి.]

వక్తృవిషయౌచిత్యాదిప్రయోజ్యా మిశ్రాయథా।...

దుర్విదగ్ధాదిపాత్రప్రయోజ్యా సఙ్కీర్ణాయథా।
అకటగుమటీచన్ద్రిజ్యోత్స్నా కలంకిలకోఇలో
లవఇలముహుర్మ్యోమ్యావాయుర్నివార అవాఇత।
అవిసఖిఅలారక్తాశోకస్తవాపివనోముదే
నకజనకజుమాణేనాద్యప్రియంప్రతిజాహుదా॥

---

* శ్రవ్యప్రబంధములు. † జాత్యలంకారములేకున్నను.

ఏవం సంస్కృత మహారాష్ట్రాపభ్రంశ యోగ స్త్రిలతఙ్గులవత్ సంకీర్ణాజాతిః ....ఏవం ప్రాకృతాపభ్రంశ సంకరోపి ద్రష్టవ్యః। క్రీడా గోష్ఠీవినోదా ద్యర్థానాన్యగామినీ అసాధారణీయథా।

భీష్మప్రోక్తానివాక్యాని విద్వద్వక్త్రేషు శేరతే
గోనేతిరిఙ్ఖిరిఙ్ఖోళీ తల్లతూహేవివల్లిదా.

టీక॥ తల్ల=అల్పసరః, తూహే=తోయే, వివల్లిదా=ప్రసారితా.

అపభ్రష్టాయథా:—

ముద్ధేగహణఅగ్ణాఉ తంధరిముద్ధంణిఏహాత్థే
ణిచ్ఛుఉసుందరితుహాఉసరి మఙ్ఘు సురఅప్పహా అత్థి

సేయమపశబ్దప్రయోగతః అపభ్రష్టాపి అవిద్వద్భిశ్శ్రీ్త్రియాద్యైః ప్రయుజ్యతే ఇత్యపభ్రష్టాజాతిః। అస్యా అపిచ అనుకరణేసాధుత్వమిష్యతే॥

[ఏతత్సజాతీయములే "వస్సారమరయ్యా," "ఆమ్రాటకేమంచన్నావే, ఓలంజమ్మా," ఇత్యాదులు.]

టీక॥ ...ఇత్యాదిక మపశబ్దబహుళత్వేన అపభ్రష్టా స్పష్టైవ సాతు కథమలంకార ఇత్యత ఆహ। సేయమితి।...సర్వఏవహిలౌకికః పదార్థః అభినయకక్ష్యామధిరూఢః పరిత్యజ్యగ్రామ్యత్వ మభిముఖీభూతో విభావాదిషు కథంనాలంకారః।తదిదముక్తం ప్రయోగత ఇతి। నచాపశబ్దానాం దోషత్వమేవేతివాచ్యమ్। అనుకరణేతుసత్వేపా మితిదోషసామాన్యావలమ్బనాగుణీభావేన అస్యవిషయీకృతత్వా దితి॥

ఇట్లు భోజమహారాజునకు అలంకారముగాఁదోఁచిన యపభ్రష్ట భాష (అపభాషణానుకరణము, రూపకగ్రామ్యప్రయోగము) నిషేధలోలుభులకు శ్విత్రముగాఁదోఁచినది! వీరికనులకు నీచపాత్రముల వ్యాకృత భాష, అనౌచిత్యదోషదూషితభాష (అనఁగా) శ్విత్రము, అలంకారముగాఁ దోఁచినది!

ఈజాత్యలంకారముచే శ్రవ్యకావ్యశారదను అలంకరింపమి క్షంతవ్యమని లక్షణకారులు చెప్పికొనిన పైసమాధానముచేత నిది దృశ్యకావ్యములయందు, ఎంతయపరిహార్యమో ఎంతయావశ్యకమో యూహించుకొనుఁడు.

ఔచిత్యము కారణముగాదనియు, స్త్రీశూద్రాదులకిడిన సంస్కృతము మడిచెడుననుట కారణమనియు, విమతులుపల్కిరిగదా! శ్రీమద్రణరంగమల్ల నృపతి ఔచిత్యమే కారణమని పల్కిన పూర్వోక్తసుభాషితభూషణములను కంఠమున ధరింపుఁడు

ఈయౌచిత్యము నుల్లంఘించుటచే నేమేనిదోషమా? ఉత్తరము వినుఁడు; కావ్యప్రకాశికా రసగంగాధరకారులచే ప్రమాణీకరింపఁబడిన యీధ్వనికారకారిక నవధరింపుఁడు:—

అనౌచిత్యాదృతేనాన్య ద్రసభఙ్గస్య కారణమ్
ఔచిత్యోపనిబన్ధస్తు రసస్యోపనిషత్పరా.

కావ్యప్రకాశకారుఁ డిట్లుపల్కుచున్నాఁడు:—

ఏవం దేశకాలవయోజాత్యాదీనాం వేషవ్యవహారాదిక ముచితమేవోపనిబద్ధవ్యమ్. ఉక్తంహిధ్వనికృతా । అనౌచిత్యాదృతే...

రసగంగాధరమందిట్లున్నది:—

అనౌచిత్యన్తు రసభఙ్గహేతుత్వా త్పరిహరణీయమ్। భఙ్గశ్చ పానకాదిరసాదౌ సికతాదినిపాతజనితే వారస్తుదతా।తచ్చజాతిదేశకాలవర్ణాశ్రమవయోఽవస్థా ప్రకృతివ్యవహారాదేః ప్రపఞ్చజాతస్య తస్య యల్లోకశాస్త్రసిద్ధ ముచితద్రవ్యగుణ క్రియాదితద్భేదః......తథావిద్యావయోవర్ణాశ్రమతపోభి రుత్కృష్టైః స్వతోఽప కృష్టేషు న సంబహుమానేన వచసా వ్యవహర్తవ్యమ్......తత్ర రత్యాదీనాం భయాతిరిక్తస్థాయిభావానాం సమత్వేపి రతేః సంభోగరూపాయాః మనుష్యేష్వివోత్తమ

పడదఁట, అట్లే వారిది చిత్తూరివారికినఁట. మఱి దీనిచేతనే సౌలభ్యమఁట ! ఇవేసుఁడీ యద్భవిష్యగతులు మఱియు, ఎవరికి సౌలభ్యము ? సామాజికులకా ? కావని వీరియొకవాదము. కవికా ? కవికి కష్టమని ఇక్కాలపునాటకములలో ఆజతనము చేసి భంగపడినవారే నిదర్శనము. సౌలభ్యార్థము పురాణరూపకములందు గ్రామ్యము ప్రయుక్తమనుట పురాణభాషానభిజ్ఞతం జక్కఁగఁ జాటుడమారముగానున్నది.

(2) ఇంకొక యాక్షేపము—ప్రాకృతములెల్ల మన యాంధ్ర ద్రావిడ కర్ణాటభాషలవలె వేర్వేఱు భాషలఁట, ఒక ప్రాకృతమువారికి మఱియొక ప్రాకృతము బోధపడదఁట, ఇన్ని భాషలు ఏకకుటుంబమున భాషించుటచే బేబెలుగోపురకథయగునఁట.— ఈవిషయము పుష్కలముగా దత్తోత్తరము.

(3) ప్రాకృతములకు వ్యాకరణములుండిన హేతువుచే వానిని రూపకములందు ప్రయోగించిరఁట. ఇదియు ప్రాయికముగా దత్తోత్తరమే. అయినను:—

గౌడవహము, అవతారిక:—

"Till Hemachandra wrote his chapter on Prakrit Grammar, Vararuchi was the chief authority on the construction of Prakrit dialects, and lucid and useful as his aphorisms are, they are not thorough, and appear to have been intended rather to explain *the chief features of the corruption* through which the more striking Prakrit words and forms derived their origin, than to give a complete treatise on the formation of all or even most Prakrit words and forms, such as that which Hemachandra endeavoured many centuries after, to write regarding one of the Prakrit dialects.

"The most complete grammar extant is that of Hemachandra (A. D. 1089—1174). Much had existed in Prakrit which was not explained by Vararuchi whose grammar was not intended to be exhaustive, but merely illustrative of a few prominent facts. One or two of the Prakrit dialects are disposed of by him in less than twelve aphorisms of three or four words each. And even Hema-

chandra is not much more exhaustive in his treatment of some of the dialects. We may remember that Vararuchi must have had sufficient materials *in living speech*, if he had intended to explain the formation of all the dialects, but Hemachandra could only rely upon *the scanty specimens of written remnants of some of the more obscure dialects for materials wherewith to form and illustrate his rules regarding those dialects.*

[హేమచంద్రుని కాలమునకు ప్రాకృతములంతరించినవనియు, అతని వ్యాకరణము ప్రయోగమూలమనియు, ఆప్రయోగములకు వ్యాకరణము మూలముగాదనియు దీనివలనం దెలియుచున్నది.]

"We may safely believe, therefore, that the Prakrit works must be regarded as written in genuine vernacular, if written when Prakrit was vernacular, and in genuine Prakrit acquired by study if written after the language had become a dead language."

ఇందువలన ప్రాచీనతరకవులు తమ రూపకములలో దేశభాషలను స్వానుభవ జ్ఞానముచే వ్రాసినవారేగాని చదివినేర్చి వ్రాసినవారుకారని స్పష్టముగదా. ప్రయోగానంతరము ప్రాకృతము లంతరించుచున్నతఱిని, అంతరించిన పిమ్మటను, వ్యాకరణము లేర్పడినవి. అవియును నసమగ్రములే. వ్యాకరణములు లేనపుడే తదీయ ప్రయోగము భరతమునిచే ననుశిష్ట మాయెను. వాల్మీకి మూలసూత్రకారుఁడఁట. ఆతఁడు రామాయణకారుఁడే యయిననగుఁగాక, సూత్రములుగాని వరరుచ్యాదుల వ్యాకరణములుగాని ప్రాకృతమున కెంతమాత్రము చాలిన లక్షణములు గావు.

Professor Cowell.—"When the Greeks, under Alexander, came in contact with India, Prakrit seems to have been the *spoken dialect* of the *mass* of the people. The language of the rock-inscriptions of King Asoka ... ... is also a form of Prakrit. It also plays an important part in all the *ancient* Hindu dramas: for while the heroes speak Sanskrit, the women attendants use various forms of Prakrit, the dialectical variations being more or less regular and euphonious according to the rank of the speaker. The later grammarians include many varieties

under the name [Prakrit] but most of them are probably the subtle refinements of a later age; as the older the grammarian is, the fewer we find the dialects to be, *and the oldest Vararuchi has treated only of four.*"

(4) రూపక గ్రామ్యముచే భాష చెడునఁట.—ఉపక్రమమంతముగా రూపకములందు ప్రయుక్తమయిన గ్రామ్యముచే చెఱుపు లేనేలేదు గాని, శబ్దలక్షణమెఱుంగక పండితమానులు ఉపక్రమహీనముగా ప్రయోగించు గ్రామ్యములచేత వీరి పాండిత్యాభినయములకు మోస పోయి వీరియందు ప్రత్యయముంచునజ్ఞులు చెడుదురు.

"పతిమతి" [రాణి], "కోకిలయాకలి కూడఁగు నధరి," "అచ్చ రాంగనలు," "భాసురుండఁగు నేతూపతీసుతుండు," "యశోహచ్చంద్ర హాసంబు," "ఎక్కుడఁ బడఁదయెన్నడు," "సహస్రాంశ్వభీషవలోకంబు," "అసురీలీలావతి" "విద్రుమలతా శ్రీకాంగులిశ్రేణికలు... చేతులు," "చందురుమోము" [ఉపమానపూర్వపదకర్మధారయము,] "రమాంబోటీ ధవుఁడు," "సుమనోల్లాసము" (సుమనస్+ఉల్లాస-అనుశబ్దముల సమాస మఁట), "ఖరశిశుపాలు," "శబ్దాదినియుండవలయును," "అహరహోపా సితుఁడు," "షష్ఠమాశ్వాసము,"—వీనిచే భాష చెడును.

(5) గ్రామ్యమువలన భాషకు "లాభము" (వృద్ధి) లేదఁట — బొజ్జ, అజాగళస్తనము ఇత్యాదులవలన దేహమునకు ఏపాటిపుష్టి? కాన బ్రహ్మసృష్టిని దిద్దుదము. షేక్సుపియరుభాష న్యాయస్థానములలో, వార్తాపత్రికలలో, శాస్త్రకావ్యకళానాటకాదులలో నెచటనుపనికిరాదు. ప్రాకృతంబులును, అట్లే కర్మకళాశాస్త్రములకుపనికిరావు. నాటకము లలో నవిలేకున్నను పూర్వపక్షులమతంబునలోపంబులేదు. పృథాగా లక్షణములుచదివి యీ ప్రాకృతస్వరూపమును నేర్వవలసియున్నది. ఏల వీనిని యూనివర్సిటీవారు చదివించుచున్నారు? రూపకములురసముకొఱ కేగాని, ఓనమాలు నేర్పుటకుఁగావు. హిందూ నాటకములంగూర్చి విల్స నుగారిసూక్తి:—

Wilson, Hindu Theatre:—"Exceedingly deficient in theatrical effect. The affectation or reality of scholarship, a very sorry substitute for the *universal, instantaneous and irrepressible delight.*"

(6) ప్రాకృతములకు లక్షణములు కలవనువాదముంగూర్చి మఱియొకమాట:- ఆలక్షణములను ఆప్రాకృతజనులు చదివి తదనుగుణముగా భాషించుచుండిరని యభిప్రాయమా ? ఈపక్షము కేవలమసంబద్ధము. పూర్వకాలమున సకలజనులును ఆబాలగోపాలము చదివినవిద్వాంసులని వీరెంతఘోషించినను ఇప్పటివారెవ్వరును నమ్మరు. ఎవరేని ఏభాష కేని రెండువ్యాకరణసూత్రపు ముక్కలు వ్రాసిపెట్టిననేగాని మఱియెవ్వరును అందుగ్రంథములు చేయరాదా? ఆ తొలివ్యాకరణకారుఁ డెట్లు ఆవ్యాకరణగ్రంథమును చేయనర్హుఁడు? ఆతఁడు మఱియొక వ్యాకృతభాషయందే వ్యాకరణమును వ్రాయవలయును కాఁబోలు! ఆభాషనే చక్కఁగ అనుభవముచేనెఱింగినవారికి సూత్రములేల? సాక్ష్యమున కుండవలయు నేని, ఆంధ్రగ్రామ్యమునకు సి. పి. బ్రౌనుదొరగారు, ఉదయగిరి శేషయ్యగారు, మహోపాధ్యాయ శ్రీ శేషగిరిశాస్త్రులవారును చేసిన లక్షణగ్రంథములు సాక్ష్యమునకున్నవిగావున, ఇఁక గ్రామ్యప్రయోగనిషేధపరమైనవాదమును మానుకొనందగును. ఇవిసమగ్రలక్షణములుకావా? వాల్మీకి సూత్రములపాటి, వరరుచివ్యాకరణముపాటి, సమగ్రములే ఇవియు. బ్రౌనుప్రభృతుల లక్షణగ్రంథములను మనము చదువముగాన రూపకములగ్రామ్యము వ్రాయునధికారము మనకులేదు కాఁబోలు! ఐరోపియనులు వానిం జదువుదురుగాన వారికేతత్ప్రయోగమునకు అధికారము సిద్ధముకావలయు! లేక అధికారార్థము మనము ఆబ్రౌనాద్యపభ్రంశవ్యాకరణములను గురుముఖముగా శాంతిసేయవలయునా?

గ్రామ్యనిషేధాభాసము అదియే గ్రామ్యవిధానము

కొందలు, సింగభూపాలీయమునుండి,

"ఏషాచభాషానిర్దేశ నామభిస్త్రివిధామతా.

తత్రభాషాద్విధాభాషా విభాషా చేతిభేదతః.

చతుర్దశవిభాషాస్స్యుః ప్రాచ్యాద్యావాక్యవృత్తయః.
ఆసాంసంస్కారరాహిత్యా ద్వినియోగోనకథ్యతే
ఉత్తమాదిషు, తద్దేశ వ్యవహారాత్ప్రతీయతామ్.
భాషాద్వైధాసంస్కృతాచ ప్రాకృతీ చేతిభేదత."

అని యుదాహరించి, ప్రాచ్యాదిచతుర్దశభాషలకును సంస్కారములేమిచే వినియోగములేదని వ్యాఖ్యచేసి, అట్లే సంస్కారరహితంబుగాన తెన్గుగ్రామ్యంబునకును తెన్గునాటకములయందు ప్రయోగము కూడదని, గ్రామ్యము లేక నాటకరచనపనికిరాదనియు, ఆహేతువుచేత తెన్గునాటకములే కూడవనియు, అట్టి యూయభిప్రాయముచేతనే విన్నకోట పెద్దనాద్యాంధ్రాలంకారికులు తమచేసిన యాంధ్రకావ్య లక్షణ ప్రకరణములలో నాటకలక్షణమును మానినారనియు, వాదించుచున్నారు.

భరతాది శాస్త్రకారులు ప్రాచ్యాదులకు వినియోగము చెప్పియున్నారు. "ప్రాచ్యా విదూషకాదీనామ్" అని భరత విశ్వనాథులు. "యద్దేశం నీచపాత్రంతు తద్దేశ్యం తస్యభాషితమ్" అని దశరూపక సాహిత్యదర్పణములు, విభాషావినియోగ విస్తరమును ఈగ్రంథముననే భరతకారికలందుఁజూడుఁడు మఱియు సాహిత్యదర్పణమునందు 432-వ యధికరణముంగనుఁడు. సింగభూపాలుఁడును పూర్వాచార్యోక్తము నను వదించెనేగాని విరోధింపలేదని ఏతత్పరిభాషావతారికవలనం దెలియుచున్నది. ఏషేత్యాదిపూర్వోదాహృతశ్లోకములకు అవ్యవహిత పూర్వములు:—

అథరూపకనిర్మాణ పరిజ్ఞానోపయోగినీ
శ్రీసింగధరణీశేన పరిభాషానిరూప్యతే,
పరిభాషాత్రమర్యాదా పూర్వాచార్యోపకల్పితా
సాహినౌరతిగమ్భీరం వివిక్షోర్నాట్యసాగరమ్.
ఏషాభాషావినిర్దేశ...

టకుఁ గారణమేమని యొకయాక్షేపము. ప్రతాపరుద్రీయములో పరిభాషను చెప్పనేచెప్పమికిం గారణమేమని ప్రశ్నాకారముననే యుత్తరము. ఇట్లు సింగభూపాలీయ కారికోపన్యాసముచే గ్రామ్యము నవశ్యప్రయోజ్యమని సిద్ధించినది.

విభాషలు సంస్కారరహితములని సింగభూపాలుఁడు వచించిన యీస్వారస్యము నరయుఁడు.

"ఆసాం సంస్కారరాహిత్యాన్నియోగోనకథ్యతే।
ఉత్తమాదిషు."

అనుమాటలో "ఉత్తమాదిషు" అనుటచే, అధములకుం బ్రయుక్తములగువిభాషేతర ప్రాకృతములు గూడ [లక్షణగ్రంథసనాథములయ్యును] సంస్కారరహితములే, అనఁగా సంస్కృతగ్రామ్యములే, యని సూచితమైనది. సింగభూపాలుఁడిట సంస్కారహీనములని వ్యవహరించిన విభాషలకుంగూడ లక్షణగ్రంథము లేర్పడియున్నవి "లక్షణాని మమతాతపాదానాం భాషార్ణవే" అని విశ్వనాథకవిరాజు. హృషీకేశశాస్త్రిగారు ప్రాకృతవ్యాకరణపీఠికలో నిట్లు వ్రాసియున్నారు:—

"Hemachandra, the great grammarian of the Prakrit dialects, treats of Apabhramsa only generally, but the authors of the Kalpalatika and other grammarians give separate rules for each of the different dialects that come under the term."

ఈరీతిని ఈభాష లిపుడు లక్షణగ్రంథసనాథము లయినను సంస్కారరహితములే; ఏలన, ఈలక్షణము స్వరూపకథనమాత్రముగాని విశేషాధాయకముగాదు. సంస్కారముపొందినచో నీభాషలెల్ల సంస్కృతమయగును. అట్లేభరతమునియు ప్రాకృతమాత్రమెల్ల సంస్కారరహితమనియే వచించినాఁడు:—

ఏవంతుసంస్కృతంపాఠ్యం మయాప్రోక్తంద్విజోత్తమాః
ప్రాకృతస్యతుపాఠ్యస్య సంప్రవక్ష్యామిలక్షణమ్.

ఏతదేవవిపర్యస్తం సంస్కారగుణవర్జితమ్
విజ్ఞేయం ప్రాకృతం పాఠ్యం నానావస్థాన్తరాత్మకమ్

భరతముని తనకాలమున లక్షణగ్రంథములు లేమిచే నట్లు చెప్పినాఁడనందగదు. భరతమునియే యీప్రకరణమున ప్రాకృతలక్షణమును చెప్పియున్నాఁడు. లక్షణగ్రంథసద్భావమాత్రమున నివి సంస్కారవంతములు గావు. సంస్కృతేతరములయిన భాషావిభాషలకెల్ల నపభ్రంశ సంజ్ఞ మహాభాష్యాది గ్రంథములో వ్యవహృతమైనది. "ఏకస్యైవ శబ్దస్య బహవోఽపభ్రంశాః। తద్యథా గౌరిత్యస్య గావీగోణీగోతా గోపాతలికేత్యేవమాదయో బహవోఽపభ్రంశాః"—మహాభాష్యము "శాస్త్రే తు సంస్కృతాదన్యదపభ్రంశతయోదితమ్"—దండి.

ఇందువలన, ప్రాకృతాది భాషా విభాషల నీచనీచతరత్వాది తారతమ్యము, వర్ణన్యూనత్వాధికత్వాన్యాదేశత్వములచే నివి సంస్కృతమున కెంతదవ్వయినవో దానింబట్టి యేర్పడినదనియు, సంస్కారహీనతాకారణముచేతనే యివి నీచాదిపాత్రలకుం బ్రయోగింపఁబడినవనియు, నడుమవచ్చినలక్షణము వీని ప్రయోగమునకు సాధకమేనియు బాధకమేనియుం గాదనియు విశదముగదా. ఇందువలన, పెట్టకతప్పని గ్రామ్యము నిషిద్ధమను హేతువుచే నాంధ్రనాటకములకు నాంధ్రాలంకారికు లొప్పరైరనుమాట యపాస్తమైనది. మఱియిందు విశేష మొకటికలదు. ఈగ్రంథమునందే మఱియొకచోట నుపన్యస్తమైనను ఇట ప్రసక్తివిశేషముచేఁ జెప్పవలసివచ్చినది. ఏమన, ఈపూర్వపక్షమే గ్రామ్యము లేనిచో నాటకము కాదని యొప్పుకొన్నది గదా. పూర్వపక్షుల యీయుక్తిచేతనే గ్రామ్యరహిత నాటకములెల్ల రూపుమాసినవిగదా. గ్రామ్యవిరాజితములగు తత్ప్రతిపక్ష నాటకములే సరియైనవనియు సిద్ధాంతితమైనదిగదా.

గ్రామ్యనిషేధానుమానాభాసప్రకారము.

ఉపలభ్యమానములయిన యాంధ్రలక్షణగ్రంథములందు [కావ్యాలఙ్కారచూడామణి కావ్యాలంకారసంగ్రహములందు] నాటకలక్షణము

లేమిచే నాంధ్రభాషలోఁ దద్రచననిషిద్ధ మని వాదించువారి కుత్తరము.

నరకవిజయ వ్యాయోగ కారుఁడు సాహిత్యరత్నాకరములో నాట కలక్షణము చెప్పలేదు, ప్రసన్నరాఘవనాటకకర్త చంద్రాలోకములో దానింజెప్పలేదు అట్లే కావ్యాలంకార సరస్వతీకంఠాభరణ కావ్యప్రకాశ వాగ్భటాలంకారాలంకారసర్వస్వ కావ్యాదర్శాది సంస్కృతగ్రంథము లలో నాటకలక్షణము లేదు. రసతరంగిణీ రసగంగాధరములయందును లేదు ఈగ్రంథముల రచయితలకు సంస్కృతనాటకము లుండఁగావసియేని ఉన్నను వానియందు భాషాభేదములు కూడవని యేనియు నభిప్రాయమా? వారే కొందఱు నాటకములు రచియించినారుగదా! ఒక్కనికే నాటకములు కూడుననియు కూడవనియు నభిప్రాయద్వయమా? నాటక లక్షణమును తమకుముందుగానే య్యొకకొందఱు కరము చక్కఁగఁజెప్పి యున్నందునను గ్రంథవిస్తరభీత్యాది కారణములచేతను పూర్వోక్త సంస్కృతకవులు తమ లక్షణగ్రంథములందు దానిని మానిరనియు, విశే షములుదెల్పఁగలిగినవారు తమగ్రంథములందే వానిని దెల్పుచుండిర నియు నూహ్యమైయున్నది ఆంధ్రమందు అలంకారశాస్త్రగ్రంథము లే యరుదు; నాటకములు లేనందున తల్లక్షణోపదేశము, పుట్టునను నిశ్చ యము లేక పుట్టఁబోవుపుత్త్రుని నామకరణవిచారణమువోలె, నప్రసక్త ప్రాయమైనది; ఇపుడు నాటకరచనలచే సుప్రసక్తమైనది; గావున,నిపుడు దశరూపకము తెన్గింపఁబడినది.

మఱియు ఆంధ్రములో రూపకలక్షణరచన ఒకానొక కారణముచే ప్రాచీనుల కశక్యమైయుండెను. తెన్గు లక్షణగ్రంథములలో నాయభ్యా యమును మానుట కదియేముఖ్యకారణమైయున్న నుండనోపు. అదియే మన:—రూపకలక్షణమందు 28 రూపకభేదములనుండి లక్ష్యములు చూప వలయును, అట్టివి తెన్గునలేమిచే దేవభాషారూపకములనుండియే చూప వలసివచ్చును. సింగభూపాలీయ దశరూపక దర్పణప్రణాలికంగనుఁడు. మఱియు నీరూపకభేదముల స్వరూపములు లోకసిద్ధలక్ష్యైకగమ్యమ్ములు.

దేశవిషయమందు ఎన్నఁడును గణనకెక్కవాయెను. ఈశాస్త్రము తెలుఁగునవర్ధిల్లమికి అదియొక కారణము. మఱియు ఈరెండుగ్రంథములలో లేనివియు చంద్రాలోకమందుఁ గలవియునగు లలితాద్యలంకారములు ఈతెనుఁగునంబనికిరావా? ఇప్పటికిని ఈభాషయం దలంకారశాస్త్రము ఆరంభావస్థలోనున్నది. కాన, నిందులేనిది ప్రమాణమా కాదా యను చర్చ పనికిరాదు. పోనీ, చర్చకేమిగాని, ఇందులేనిది ప్రమాణము కాదనుటసరిగాదు. లక్షణాభావమువలన నిషేధము సూచితమనువాదము మందమని ఈయుపన్యాసముచేత విశదముగదా.

"ఏలక్షణగ్రంథములంబట్టి సంస్కృతనాటకముల నాంధ్రీకరింపవలసినది?"అనియొక ప్రశ్న వార్తాపత్త్రికలం దగపడుచున్నది ఈప్రశ్నకు అవకాశము లేదు. నాటకాంధ్రీకరణమునకు లక్షణగ్రంథము వలయునేని, ఇతిహాసపురాణ మహాకావ్యాద్యాంధ్రీకరణమునకును లక్షణగ్రంథము వలసియేయుండును.అదిలేక నాటకగ్రంథములం దెనిఁగించుట దుష్టమేని, అదిలేక భారత రామాయణ నైషధాదిగ్రంథముల దెనిఁగించిన పెద్దలు తప్పుసేసినవారగావలయు, బళిబళి ! ఇందుగ్రామ్యము పెట్టవలయునుగాన దీనికి లక్షణగ్రంథములు వలయునందురేని, అందు రోఁత కథలు బూతుకథలు కలివిడంబనములును చొచ్చునుగావున వానికిని లక్షణగ్రంథము లుండవలసినదే. లక్షణగ్రంథములు లేనిచో నాంధ్రీకరింపరాదనుటకుం బ్రమాణమేమి? కృష్ణసారములేనిదేశమున బ్రాహ్మణుఁడు వసింపరాదన్నట్లా?

ప్ర॥ ప్రతాపరుద్రీమునకు నాంధ్రముగదా నరసరాజీయము? (దానంగల నాటకలక్షణమిందుందన్యక్తము.)

ఉ॥ అట్లని మీతో మూర్తి చెప్పినాఁడా?

ప్ర॥ మఱి నరసరాజీయములో నాట్యకలక్షణము లేదేమి?

ఉ॥ అందులో కావ్యాలంకారచూడామణి యందుంగల ఛందోలక్షణము లేదేమి ?

మఱియు నాటకములుగూడవని యాంధ్రకవులకెల్లం దాత్పర్య మేని నన్నయాదులలో నొకరేనియు అట్లునిబంధనచేయలేదేమి? అట్టి నిబంధనసేయు నధికారమెవరికేనియుండునా? మీరుమెచ్చునట్టి యేయో గుచేతనేనియు నిక నాంధ్రనాటకములు వ్రాయఁగూడదని యిప్పుడొక నిబంధన సేయించిచూడుడు. ఏపాటి చెల్లునో తెలియును. అట్టి నిబంధ నయును లేదు, నిబంధనాధికారంబును లేదు. అటుగానిచో, నాటకములు పుట్టవలసినదే, ఈభాష నాశము కావలసినదియే, అని యాపెద్దలకు అక్రో శము కాఁబోలు! కాదు, కాదు, నాటకములుపుట్టవలసినవియే, ఈభాష యలంకృతకావలసినదియే యని వారియనుగ్రహము.

నాటకలక్షణమునకు ప్రమాణగ్రంథములు.

"ఆంధ్రనాటకము లే లక్షణగ్రంథములంబట్టి రచింపవలసినది? ఆంధ్రమున తల్లక్షణగ్రంథములు లేనందున ఆంధ్రనాటకనిర్మాణమును శాస్త్రమొప్పునా? ఆంధ్రనాటకములందు గ్రామ్య ముపయోగింపఁగూడ దని సింగభూపాలీయమువలనం దెలియుచున్నది, వానియందు వస్త్రధా రణము చూపరాదని ప్రతాపరుద్రీయమందున్నది. నాందిలో 12 పదము లుండవలయునని దశరూపకము, అట్లులేమి నీనాందితప్పు."—ఇత్యాది వాదములతో పత్రికలు నిండుచున్నవిగదా.

ఇట, "లక్షణము లేదనుచునే శాస్త్రమొప్పద" నుట వేటిమాట? లక్షణమే శాస్త్రము, శాస్త్రమే లక్షణము. ఈప్రశ్న వంధ్యాపుత్త్రుని రాజయోగమును జోస్యమడిగినట్లున్నది.

మఱి యీకావ్యాలంకారసంగ్రహమును కావ్యాలంకారచూడా మణియు లేనప్పుడును ఆంధ్రమునకు అలంకారమువలసియుండెను గీర్వా ణభాషలోనిదే ప్రాచీనాంధ్రకవులచే పాటింపఁబడెను. ఆక్షేపించుటకు ఏలక్షణగ్రంథములు ప్రమాణమో రచనకును ఆలక్షణగ్రంథములే ప్రమాణమని వేఱచెప్పవలయునా? అది సంస్కృతమున సిద్ధముగానుం డఁగా ఆంధ్రమునలేమి యొకలోపమా? సర్వత్రవిశేషాకారమైన యేత

ద్భాషాలక్షణమే నన్నయభట్టీయ వికృతివివేక కవిశిరోభూషణాది రూప ముల దేవభాషనుండఁగా, సర్వత్ర సామాన్యస్వరూపంబును, విభాషా రూపైకదేశమాత్రమందు సజాతివిజాతిదేశాపేక్షయు నగు రూపకలక్ష ణము గీర్వాణభాషయందున్న నాంధ్రమునకుం గొఱగాదా ? ఆంధ్రభా షలో లేమిచే మన్వాది ధర్మశాస్త్రములుగూడ ఆంధ్రులకు ప్రమాణము కావా? ఇంగిలీషుభాషలోని పీనల్కోడ్డు ప్రకారము తెన్గుదోషికి దండన విధింపక వదలివేయుదురుగావలయును ! సర్వదేశ జన భాషలకును నిర్వి శేషములగు విషయములు ఏభాషయందున్నను మఱి యేభాషవారికే నియుం బనికివచ్చును. ఇంగిలీషుగణితము తెలుఁగంకెలకు పనికిరాకపోదు.

పూర్వపక్షులు ఆక్షేపించుటకుమాత్రము సంస్కృతమందలి రూప కలక్షణమును పాటించుటయు నాటకరచనకు ఉల్లంఘించుటయు నేల యనిన:—పాటించుట ఒరులనాటకముల దూఱుటకు, ఉల్లంఘించుట తమయు తమమిత్రులయు నాటకములను గాచుకొనుటకు.

మఱియు వీరిబుద్ధి పరనాటకదూషణోత్కంఠ చేఁగల్గినతబ్బిబ్బులో నిజ నిజమిత్రరక్షణోద్యోగరూపనిరోధముంగోలుపోయిస్థితస్థాపకమర్యా దచే ప్రకృతిసిద్ధమైనసంస్కృతలక్షణగ్రంథములనే తడవినది. ఇట్లు ఆసిం గభూపాలీయమే, ఆప్రతాపరుద్రీయమే, ఆదశరూపకమే, ఇంక గీర్వా ణభాషాకవులకు ఏయేసంస్కృతగ్రంథములు ఈవిషయమునం బ్రమాణ ములో, అవియే అవియెల్లను, మనకును ఈవిషయంబునం బ్రమాణము లని పూర్వపక్షులవాదముచేతనే సిద్ధాంతితమైనదిగదా.

మఱియు ఆధునికలక్షణకారులు నాటకలక్షణములు రచించి యీ భాషయందలి యీకొఱంతను దీర్పవలయునను ఘోషయును ఈగ్రా మ్యనిషేధవాదులే పెట్టుచున్నారు. లక్షణాభావముచే నిషేధము గమ్య మయినయెడల నింకలక్షణకరణ ప్రసక్తియెట్టిది? మధ్యవారును ఆకొఱం తఁదీర్పలేదనుఘోషకు నిదియ యుత్తరము. ప్రాచీనులు అలక్షణముచే నిషేధముందెల్పిరేని, తర్వాతివారు తన్మతవిరుద్ధముగా లక్షణమెట్లు

చేయుదురు? వారినిషేధము వీరికిం బ్రమాణముకాదేని, వారు నిషేధించి రని యీయడవి మొత్తుయేల? వారిది వీరికి ప్రమాణము కాదేని, వారిదియు వీరిదియు మన కెట్లు ప్రమాణములు? మన మిరువురికిని బెబ్బె చెప్ప వచ్చునుగదా. అంతట నెల్లవారికిని వారియిచ్ఛయే లక్షణము. అది సమ్మతము గానేరదు. ఈకావ్యాలంకారసంగ్రహ కావ్యాలంకారచూడామణులు ప్రమాణసర్వస్వ మనుటకంటె, వీనిని ధిక్కరించుట యనుభ్రమతోనేని అదిలేకయేని, కొఱంతలుతీర్చుటకంటెను, కొఱంతలు తీర్పఁబడు నందాఁక నాటకరచనమానుటకంటెను, వీనికేది ప్రమాణసర్వస్వమో ఆ సంస్కృత లక్షణగ్రంథ సముదాయమే మనకును బ్రమాణసర్వస్వమగుట యే న్యాయ్యము. సర్వన్యాయములచేత నదియే సిద్ధాంతము. అంకస్థలపాత్రభాషితరూపవిభజనమాత్రమున నాటకము కానేరదు

ఇప్పటి నవీనాంధ్రనాటకములనుండి లక్ష్యముదాహరించుచు ఎవ్వరేని నూతన లక్షణగ్రంథము నిపుడు తెన్గున రచియింపరాదా యందురేని, ఈనవీన నాటకములలో నాంధ్రీకరణమగు నొకకొన్ని, 28-రూపక భేదములలోను ఒకటిరెండింటికే,లక్ష్యములగునుగాని, కడమభేదములకు లక్ష్యములు గావు. కడమ నూతననాటకములు ఈ 28-లో నొందునుం జేరక బ్రహ్మేశానాదిబోధిత చతుర్వేదోద్ధృత భరతమహర్షి ప్రణీత నాట్యశాస్త్రమర్యాదకు వెలియైయున్నవి. కాన వీనింగొనిచేయు లక్షణము సరిపడదు. భరతలక్షణసమ్మతమగు నాటకము, ఒకటి, ఒకానొకటి యున్నను, అది వీనినడుమ బొమ్మచెముడునడిమి గొజ్జంగి పువ్వువలె నల్పసారులకు అలవడకయున్నది. అట్టిదియు 28-లో నొకతెగయేగదా; కావున సలక్షణ రూపకములు భాషలో సమృద్ధిగాఁ బ్రబలువఱకును తెన్గున సుబోధలక్షణ గ్రంథరచన అశక్యము.

రూపకరచనానుజ్ఞ.

పూర్వపక్షులు ఏగ్రంథములచే నిషేధమును అనుమానించిరో వానియందే వాచ్యవ్యంగ్యభంగుల రూపకరచనానుజ్ఞ చదువఁగలవారికి అలవడుచున్నది. అప్పకవీయమునం దిట్లున్నది:—

గీ. దేవ భూసుర ధరిత్రీతలేంద్ర
సచివ కంచుకి విట విదూషక విరక్త
వారయోషి న్నృపామాత్యవనితలందుఁ
జెప్పఁదగు సంస్కృతము సుధాసింధుశయన.

సీ. క్షపణజైనాదిక కర్మహీనులకును
భామాజనులకును బ్రాకృతంబు
క్షితి వైశ్యశూద్రప్రభృతిమధ్యమాధమ
జాతులకెల్లను శౌరసేని
ధీవరలుబ్ధకాదివినీచజాతుల
మానవులకునెల్ల మగధభాష
మొగిఁబిశాచాసురముఖ్యులకెల్లఁ బై
శాచికానామభాషాద్వయంబు.

గీ. పతితచండాలయవనాదిపరమనీచ
జాతినరుల కపభ్రంశ మీతెనుంగు
సీమవారికి నాంధ్రంబు సెప్పవలయుఁ
గావ్యనాటకముల గోపికాభుజంగ.

'దేవభూసుర' మొదలు 'అపభ్రంశ' మను పలుకుంగల ప్రకరణము శ్రవ్యకావ్యమున కన్వయింపదు. నాటకమునకుమాత్ర మన్వయించును. 'ఆంధ్రంబు సెప్పవలయు' ననుమాటయు సంస్కృతనాటకమాత్రమునకే యన్వయమగుననంజనదు. అట్టినాటకము లోకములో లేదు. ప్రతాపరుద్రీయమందలి ప్రతాపరుద్రకల్యాణనాటకముగూడ నట్టిదికాదాయెను. కనుక ఆంధ్రవినియోగము గీర్వాణభాషానాటకములకై చెప్పినమాట గాదు. ఆంధ్రేతరభాషలెల్ల నీప్రకరణమున జాతిభేదములకుఁ జెప్పఁబడినవి. ఆంధ్రముమాత్రము దేశముంబట్టి చెప్పఁబడినది. తెలుంగుసీమవారు పూర్వోక్త భూసురాదులయందుఁ జేరియేయున్నారు. కావున ఒక్కనికే సంస్కృతాద్యన్యతమమును ఆంధ్రంబును అనువిప్రతి

షేధ మపరిహార్య మగును. కాన ఏకనాటకమందు సంస్కృతాదిభాషల తోఁగూడ నాంధ్రమునుగూడఁ బెట్టుమని యభిప్రాయ మనువాద మప్రాస్తమైనది. మఱియు:

నబర్బరకిరాతాన్ధ్ర ద్రవిడాద్యాసుజాతిషు
నాట్యయోగే ప్రకర్తవ్యం కావ్యంభాషాసమాశ్రయమ్.

అని భరతముని యాంధ్రమును సంస్కృతనాటకములలోఁ జెప్ప రాదని శాసించియున్నాఁడు. సర్వలక్ష్యకారులు నట్లు నడచుకొన్నారు. అట్లుండ నప్పకవి తద్విరుద్ధముగాఁ జెప్పెననుటీక యొప్పఁదగినదిగాదు. మఱి తత్త్వార్థ మేమన:—ఇది భాషాష్టకోత్పత్తిప్రకరణమున కుపసంహారముగావున అష్టభాషలకు వినియోగము సెప్పఁబడినది. అష్టమమయిన యాంధ్రమునకు ~~ఈ~~ తెనుంగు సీమవారికై కావ్యనాటకములందు వినియోగము అని యభిప్రాయము. అగపడుచున్నదా, ఆంధ్రనాటక రచనానుజ్ఞ? లేదు లేదనుఘోషకు సమాధాన మిఁక మీరే చెప్పుఁడు.

రసము కిన్నిష్ఠమనుప్రశ్నకు ఉత్తరముచెప్పుచు నప్పకవి దృశ్యకావ్యముల యందు సామాజికనిష్ఠముగాని నటాదినిష్ఠముగాదని యిట్లు తెల్పెనాఁడు:—

సీ. తద్రసంబంతయుఁ దనరుఁగావ్యములందు
నాట్యంబులందు ననారతంబు
వినునార్యులకుఁ గావ్యవృత్తంబులను గనుఁ
గొనురసజ్ఞులకు నర్తనములందుఁ
గలుగుఁగానిరసంబు గలుగదారోప్యంబు
గావున నటియించు కాంతలందు.

ఆంధ్రమున నాట్యమేకూడదేని ఆంధ్రనాటకప్రయోగ ద్రష్టలు రసజ్ఞ సామాజికులు పంథ్యాపుత్త్రలేగదా. కాన నిట నీనాట్యప్రస్తావము ఆంధ్రనాటక నిర్మాణప్రచోదనమే కాని తన్నిబర్హణము గాదు. గీర్వాణ విద్యార్థులకై యిట నప్పకవిచెప్పెననుట, భోజనపంక్తిలో వడ్డించినపంచ

దార చీఘులకోస మన్నట్లున్నది. అప్పకవి యీరీతిని నాటకరచనను వాచ్యగమ్యభంగులం బ్రోత్సాహపఱిచినాఁడుగదా. నరసభూపాలీయకారుఁడును ఇట్లే రసము దృశ్యకావ్యములలో సామాజికనిష్ఠ మనుటంబరికింపుఁడు.

మ. రమణీయోల్బణతాసమేత మగునీరత్యాదిభావాబ్ధిలో
నమరంబుట్టుచుమున్గుచుందగుఁ దరంగారూఢిసంచారిసం
ఘములేతత్ప్రతిపన్నమా రసము దత్కాలంబునందైన స
త్యము రామాదులయందు నాట్యమున సభ్యావాసమైభాసిల్లుఁన్.

ఇందిట్లు అనుజ్ఞగమ్యమై యున్నది.

మఱియు కావ్యాలంకారచూడామణియందును వక్ష్యమాణపక్కిని ప్రచోదనవాచ్యగమ్యభంగులం బ్రబలముగానున్నది.

క. వినువారికిఁ గనువారికిఁ
దనరువిభావానుభావ దర్శనచయముల్
ఘనరసపోషకములుగాఁ
జనుఁగవితానాట్యములఁబ్రసన్నాకృతులై.

తే. ప్రోఢలకుఁ గావ్యములయందుఁ బొందురసము
ద్రష్టలకు నాట్యములయందుఁ దనరు రసము
స్ఫుటవిభావానుభావసంఘటనచేత
సాత్త్వికవ్యభిచారి సంసక్తిచేత.

క. రసమారోప్యంబగుటన్
బొసఁగదునాట్యములయందుఁ బొల్పగుఁదత్త
త్ప్రసరస్మరణముచేతన్
వెససామాజికులయందు వేడ్కనునెలవై.

తే. పంచవిధభావకలితప్రపంచమెల్లఁ
గలసి శృంగారరసపోషకంబ యండ్రు

క్రమముతోడఁ బ్రయోగసంగతియొకింగి
కావ్యనాటకములఁ గూర్పఁగనుటయొప్పు.

తే. అట్టికావ్యంబు త్రివిధమై యతిశయిల్లు
నవనిఁ బద్యమయంబు గద్యాత్మకంబు
పద్యమయ మొప్పు ఛందోనిబద్ధమగుచు
గద్యమయ మొప్పు వాక్యసంకలితమగుచు.

క. ఆపద్యగద్యకృతములు
రూపకములునాటకములు రూఢములగునా
రూపమచంపూకావ్యత
ప్రాపించును నాటకములు బహుళములరయఁగ.

తే. సర్గబంధంబు కావ్యంబు సంస్కృతమునఁ
బ్రాకృతంబున నాశ్వాసభాసురంబు
నాటకములెల్ల నంకసనాథకములు
గద్య ముచ్ఛ్వాసలంబ కాంకంబ యండ్రు.

"కావ్యనాటకములఁ గూర్పఁగనుటయొప్పు"—ఇప్పటికేని నిషిద్ధ మనుఘోష యడంగునా?—ఇట్లు పెద్దనాదులు నాటకరచనసేయఁబ్రేరించియు తల్లక్షణమును త్యజించుటచే దానిని తగినయాకరణములనుండి యెఱుఁగునది యనుట వారిహృదయమని విశదపడదా! ఈలక్షణమును మానుటకు బహుళత్వంబు ఒకకారణమని పెద్దనసూచించుటం గన్నారుగదా.

ఆంధ్రలక్ష్యాభావకారణము.

ఇట్లు లక్షణకారానుగృహీత మయ్యును, నాటకము, తెనుఁగుఁ గవులచే పరిగృహీతము కాలేదేమి? కానందులకు కారణమొక్కటి—మన వారు మేఁకలమందస్వభావమువారగుట. "గతానుగతికోలోకః." మఱి యింతమాత్రమున వీరు ఆచరించిన దెల్ల నంగీకృతమనియు అంగీకృత

మెల్ల వీరు వ్రాసిరనియుఁ దలంపఁదగదు. చముడప్పవలె నందఱిని వ్రాయు మందురా? గీర్వాణభాషయందు రాజతరంగిణీ హర్షచరిత్రాద్యాఖ్యాయి కలు గలవుగదా, తెన్గునం గూడవా? దేవభాషయందు గద్యరూపకథలు కాదంబర్యాదులు గలవుగదా? తెన్గున నట్టిగద్యములేవి? తెన్గునం గూడవా? కూడవేని, ఇపుడు కవిచరిత్రలను, దేశచరిత్రలను, కాదంబరిసార సంగ్రహాదిగ్రంథములను వ్రాయువారు భారతికి ఎగ్గొనర్చినవారా? మన వారు మేఁకదాఁటుగా చిరకాలము పురాణముల నాంధ్రీకరించి తర్వాతం బ్రబంధంబుల విసిగి యిపుడు అన్యములందొడంగినారు. మఱియు గీర్వా ణనాటకముల నెఱింగియు హూణనాటకములం జదువువఱకు నాటక ముల వ్రాయరైరి. గీర్వాణకథల నెఱింగియు హూణనవలలంగాంచిన దనుక నవలలపయిం బడరైరి. మఱియు గద్యకవన మొకప్రజ్ఞ కాదఁట. ఆభావముచే నవలలు లేకపోయినవి. నాటకములు వ్రాయమికిని అట్టి కారణమే యొకానొకటిగలదు. కావ్యాలంకారచూడామణి:—

చ. వినుతయశంబునంగలుగు విశ్రుతనాకనివాస, మయ్యశో
జననము శ్రవ్యకావ్యముల సంగతినొప్పగు; శ్రవ్యకావ్యముం
దనరుఁ గవిప్రభావమునఁ; దత్కవిసమ్మతిలేని రాజులే
పునవిహరింప; రవ్విభులు పోయినజాడ లెఱుంగఁబోలునే.

మ. కవిసంసిద్ధపదంబు భావరసవిఖ్యాతంబు లోకోచిత
వ్యవహారంబు నుదాత్తనాయకము శ్రవ్యంబుం జతుర్వర్గసం
భవసద్మంబును నైనకావ్య మిలనాపద్మోద్భవస్థాయియై
కవిసంస్ఫూర్తియు దాతృకీర్తియుఁదగంగల్పించు నెల్లప్పుడున్.

ఈవ్రాతంబట్టి చూడఁగా,—మనవారు శ్రవ్యకావ్యముమాత్ర మే సప్తసంతానములలో చేరినదనియు, ఆముష్మికాభ్యుదయప్రదమని యు, దృశ్యకావ్య మట్టిదికాదనియు, తలంచిరని యొకరహస్యము వెలు వడుచున్నది. మహాకవులెవ్వరును రూపకలక్ష్యరచన సేయమి కిది ప్రథ మ కారణము గానోపు. ఈరెండును బాహుళ్యముగ లక్షణరచనకు అడ్డ

మైనవి. "సాహినౌరతిగమ్మీర్యారం వివిశ్శోర్నాట్యసాగరమ్."

మఱియు పూర్వులు రూపకరచనసేయనేలేదనుట సరిగాదు. శ్రీనాథుఁడు వీథీనాటకముఁరచించెనని ప్రసిద్ధముగదా. అతఁడు బూతులు చేర్పకయుండిన నప్పటినుండియే నాటకములల్లుకొని యుండును. అన్యు లును పూర్వులు నిజపత్వానుసారముగ నాటకములను రచించియేయున్నారు. సంతానంబో కాదో, దృష్టబహుప్రయోజనంబుగావునను, ముఖ్యముగా ఆనందనిష్యందిగావునను, పెద్దనాదిలక్షణకారులచే ననజ్ఞాతంబుగావునను, మఱియుఁ బ్రబంధములతోఁ బ్రాణమువిసిగిపోయినది గావునను; నాటకము మనకు ఉపాదేయమే:—

ఓఢ్రాదిభాషాగ్రహణదూషణము.

కారణవిశేషముచే నాంధ్రగ్రామ్యము నొల్లని కొందఱు ఆంధ్ర నాటకములలో సంస్కృతనాటకములందలి మహారాష్ట్రీ శౌరసేన్యాది షడ్విధప్రాకృతములకు బదులుగా ఓఢ్రము, కన్నడము, హిందుస్థానీ, అఱవము, ఇంగిలీషు, సంస్కృతము అను నాఱింటిని ప్రయోగింపవలయు నని యభిప్రాయపడియున్నారు. వారే ఆంధ్రులకు ప్రాయికముగా తెనుఁగుతప్ప వేఱుభాష రాదనియు సెలవిచ్చియున్నారు. అట్టి నాటకముల ప్రభావాతిశయముల నొకకొన్నిటిం దెలిపెద:—

i. మానిసియైనవానికి ఆనాటకము అర్థముగాకపోవుట.

ii. కవికి ఈయోఢ్రాదులను నేర్చుటకు వలయు (6 × 2=) 12, ఒండె, (6×3=) 18 సంవత్సరములలోపల, తెన్గు బొత్తిగాచెడిపోవుట, విస్మృతంబునగుట, వాని తెన్గువినుటకేనియు ననర్హమై యసహ్యముగుట.

iii. ఈదేశభాషలను సలక్షణముగా నేర్చుటకు ఈపరదేశికవికి మూఁడేసి సంవత్సరములు చాలవుగాన, వీనికి తదీయగ్రామ్యమే పట్టు పడునుగావునను, ఈభాషలగ్రామ్యమే మన తెన్గునాటకములం బ్రయోక్తవ్యమగును. ఆంధ్రనాటకములలో నాంధ్రగ్రామ్య ముండరాదఁట! ఓఢ్రగ్రామ్య ముండవచ్చునఁట!

iv. మఱి వారే చచ్చుడిభాష (అనఁగా ఒడ్డెమాలల యోఢ్రి గ్రామ్యము) తెన్గునాటకముల నీచపాత్రములకుం బ్రయోక్తవ్యమని సెలవిచ్చియున్నారు. ఈరీతిని ఆంధ్రనాటకములలో, ఆంధ్రపండితుల యాంధ్రగ్రామ్యమునకు, ఆంధ్రులైన బ్రహ్మక్షత్త్రియవిట్ఛూద్రుల యాంధ్రగ్రామ్యములకును, లేని యీభాగ్యము ఈచచ్చుడివాండ్రగ్రామ్యమునకుం గల్గుట వీరి యేసుకృతమునకు ఫలమో?

v. ఇక్లేనియు నీచనీచతరాది భేదముల నిర్వహణమెట్లు? ఓఢ్రము నీచమా అఱవము నీచమా?

vi. ఇక్లేనియు భాషలకుప్రతినిధులు కల్గెనేగాని విభాషలకుం బ్రతినిధులేవి?

vii. ఆంధ్రుడైనభర్త తెన్గు, ఆంధ్రియైనభార్య అఱవము, ఓఢ్రము, హిందూస్థాని, కన్నడము, ఇంగ్లీషు, చచ్చుడిభాష, ఇంతియకాని తెన్గుపలుకఁగూడదు. అక్లేఆంధ్రులగు వీరభటాదులును తెన్గునోట నుచ్చరింపఁగూడదు.

మ. నిజదేశంబులవేషభాషలపయి న్నిత్యాభిమానాఢ్యులై
ప్రజమెచ్చన్ రసలుబ్ధబుద్ధులగుచుం బ్రాజ్ఞుల్స్వదేశ్యంబులే
నిజ మంచున్మఱి యన్యదేశములవాని న్మెచ్చ రెప్పట్టునన్
గజరాజావన ప్రస్ఫుటార్థరసముల్గావంచు నెప్పట్టునన్. అప్పకవి.

viii. ఇంకొకయద్భుతమున్నది. ఈపరిభాషలో సంస్కృతము ప్రాకృతస్థానీయమైనది. కాన, కణ్వుఁడు తెన్గు, శకుంతల సంస్కృతము. రాజు తెన్గు, తలారివాఁడును చెంబడివాఁడును సంస్కృతము.

ix. మఱి యీయోఢ్రద్రావిడ హిందూస్థానీ కర్ణాటాంగ్లేయ చచ్చుడ్యాదిభాషలను ఆయాలిపులనే ముద్రింపవలసినదా? ఆపక్షమున ముద్రణ మసాధ్యకల్పమే, ఈయచ్చుఁగూటములు పనికిరావు. మఱియు నట్టిగ్రంథము నాంధ్రులెవ్వరు చదువనేర్తురు? తెన్గులోలేనివర్ణములు

కొన్ని యీభాషలంగలవు. వానిగతియేమి? నాటకమెల్ల ఇంగిలీషులోనే స్వల్గావించి ప్రింటొనర్పవలయునా ?

x. మఱియు, నాంధ్రనాటకముల ప్రాకృతస్థానమున నోఢ్రాది భాషల నతిదేశించుటకుం గారణముగా, సంస్కృతముతోడ ప్రాకృతములకుం గలసంబంధమే ఆంధ్రముతో నోఢ్రాదిభాషలకుం గలదని తలంచుటకును నేర్పుటకును—సంస్కృత ప్రకృతిప్రత్యయములకే ప్రతినియత వర్ణవిపర్యాసాద్యుపాయములచే ప్రాకృతములు నిష్పాదనీయము లయినట్లు, ఆంధ్రప్రకృతిప్రత్యయములకే ప్రతినియత వర్ణవిపర్యాసాదికములం గావించుటచేత నిష్పాదనీయములా ఈయోఢ్రహిందూస్థాన్యాంగ్లేయ ద్రావిడాదిభాషలు? అనఁగా ప్రాకృతాదులు సంస్కృతము యొక్క యసంస్కృత (ప్రాకృత) రూపము లయినట్లు ఈయోఢ్రాదులు ఆంధ్రముయొక్క అసంస్కృత (ప్రాకృత) రూపములా? అట్లయినంగదా అవియెల్ల సంస్కృతభాషణులకుం దెలిసినట్లు, ఇవియెల్ల నాంధ్రభాషణులకుం దెలియును? ఇట్లుండుటంబట్టి, సంస్కృతనాటకములందుఁ బ్రాకృతములచే నగుకార్యము తెన్గునాటకములందు ఓఢ్రాంగ్లేయాది భాషలచే నెంతమాత్రమును గానేరక పైగా మహానర్థ పరంపరకలుగుచున్నది- సంస్కృతనాటకములందు తదీయాసంస్కృతరూపములచే నైనప్రయోజనము,ఆంధ్రనాటకములయందు తదీయాసంస్కృతరూపములయిన గ్రామ్యములచేఁ గావలయుఁగాని తక్కొంటనెట్లునియు నగునా?

xi, మఱియు నాటకము లాడువారు ఇన్నిభాషలు నేర్చుకొనుటకై ఎన్ని సంవత్సరములు పాటుపడవలయునో! కవి యంతప్రతిభావంతులు గారుగదా? కావ వీరికి $6 \times 5 = 30$ సంవత్సరములు గావలసియుండును- దేశాంతరవాసము 20 ఏండ్లప్పుడారంభమాయెనేని, 50 సంవత్సరములు వయస్సునకేగాని వీరు ఇట్టినాటకము చదువను ఆడను పనికిరారు. ఇట్లా పరభాషలను నేర్చు కాలములో అమ్మను నాయనను అప్పుడప్పుడు చూడవలయును గావునను ఈలోపల పరమపదించిన తమయాంధ్రభాష

ను మఱిమఱిల జ్ఞప్తిచేసుకొనుచుండవలయుఁగావునను, అందున్కై భాష కొకసంవత్సరముగా 6 సంవత్సరముల నిర్ణత్తము. అప్పటికి 56 ఏండ్లయినవి. సర్కారుకొలువునకు 55 ఏండ్లకే పనికిరాఁడు. కడమ 4 ఏండ్లను రాగాద్యభ్యాసమునకును, నిరంతర విదేశవాసజనితవ్యాధ్యుపశమమునకును ఆంగికాద్యభినయమునకు నిచ్చివేయుదము. ఈలోపల నాంగికాభినయము కొంత తలయూటములోనగునది స్వయముగానే కలుగును. శేషము సులువుగా నేర్చుకొనవచ్చును. ఇట్లు షష్టి పూర్తియైనవారేగాని నటీనటులుగాగణన కెక్కఁజాలరు. ఈమర్యాదచే, 5, 10, 20-ఇత్యాది వయస్సులుగల, భరతకుమార చందనదాససుత శకుంతలానసూయాదిపాత్రములకును షష్టి పూర్తిచేసికొననివారు పనికిరారు. అందులకుఁ బైఁబడ్డ వృద్ధనటీనటులకు తదీయవయోభేదోచితముగా బాలయువత్యాది భూమికలను వేయవలయును. అంతట వహావ్వా 75 ఏండ్లశకుంతల, 85 ఏండ్లదుష్యంతుఁడును,-ఈయిద్దఱకును పెళ్లి, వీరికి పుట్టునపుడే షష్టిపూర్తియైన కుమారుఁడుపుట్టును.

(7) వివిధప్రాకృతములు ఒకటి భాషించువారి కింకొకటి యర్థముగానియట్లుగా వెవ్వేలు సలక్షణభాషలని పూర్వపక్షులు వాదింతురుగదా. అట్లగునేని సంస్కృతనాటకములలో ఆంధ్రద్రావిడాది భాషలంగూడ చేర్పమియేల? ఆకాలమున నాభాషలు లేవందురేమో?

"నబర్బరకిరాతాన్ధ్ర ద్రవిడాద్యాసుజాతిషు
నాట్యయోగేతుకర్తవ్యం కావ్యంభాషాసమాశ్రయమ్."

అని భరతమునియే వచించినాఁడుగదా. వీరివ్రాతలంబట్టి యింకనొకరూపకములో సలక్షణములైనయాంధ్రకర్ణాట ద్రావిడ మహారాష్ట్ర హూణ హింద్వ్యాదిభాషలు ప్రయోక్తవ్యముల యగునుగదా. అట్టిరూపకములను ఆంధ్రరూపకము లందమా, ద్రావిడరూపకము లందమా? "తతః ప్రవిశతి, ఇతి నిష్క్రాన్తాః," ఇత్యాది రంగోపదేశవాక్యము లేభాషనుండిన ఆభాషదా ఆనాటకము? దానికి కవీశ్వరుఁడు ఏభాషలో నామము పెట్టునో ఆభాషదా యది?

(8) ఈనాటకములందు ఉత్తమపాత్రములభూమికల ధరించువా రెవరు? సత్పురుషులా? శూద్రు లేమేని చేరుదురా?

"యాజ్ఞవల్క్యశిష్యస్త్వాణ్ణాయన ఇతిఏవాభివర్తతే । తదస్యానవలోకనీయచతుర్థవర్ణస్య పురతః స్థాతుంనోచితమస్మాభిః । తదాగచ్ఛ । అన్యతోగచ్ఛామః"

అని సంస్కృతమును భాషించుశూద్రపాత్రమును ప్రసన్నరాఘవనాటకమునం గనవచ్చును. కుశీలవులను అమరుఁడు శూద్రవర్గలో చెప్పినాఁడేమి? మఱియు, నాటకప్రకరణాదికములను పురుషులుగాని స్త్రీలుగాని ఆడవచ్చునని భరతముని చెప్పియున్నాఁడు. అట్లు చేయుచో సంస్కృతపాత్రములభూమికలను స్త్రీలేగదా వేసికొనవలయును. మఱియు, రూపకభాషానియమమునకు స్వభావముగాని ఔచిత్యముగాని కారణముగ్గాదఁటగదా? అట్లని ఆసీత యేభాష భాషించిన మన కేమి? ఇపుడు సీతాభూమికాధారియే గదా ఆభాషితముంజెప్పును. స్త్రీగాని, పురుషుఁడుగాని, బ్రాహ్మణుఁడుగాని, శూద్రుండుగాని ఆభూమికం దాల్పవచ్చునుగదా ? అట్లుండ నీమడిమైలలవిచారమేల ? నాటకమెల్ల సంస్కృతమయముగనే రచియింపరాదా? సామాజికులలో స్త్రీలు సంస్కృతము వినంగూడదని కారణమా? వారు వినకమానరు.

(9) వీరిలో కొందఱు గ్రామ్యము ప్రహసనములందు ప్రయోక్తవ్యమని ప్రసాదించిరి. నాటకము మడియనియు ప్రహసనము మాత్రము మడిగాదనియు, వ్యవస్థాపింప వీరేమి యాపస్తంబులా? ప్రహసనము దశరూపకములలో చేరినదే.

"నాటకంసప్రకరణం భాణః ప్రహసనండిమః
వ్యాయోగసమవకారౌచ వీథ్యఙ్కేహామృగాదశ."

ప్రత్యవాయములు వీరు సమ్మతింపనిచోఁగల్గునా? వీరిసమ్మతిచే నిలిచిపోవునా? ఔచిత్యముచే సమ్మతి యందురేని, మున్నింగినారు. దాన, సర్వరూపకములయందును ఉపరూపకములయందును గ్రామ్యము

ప్రయోక్తవ్యమ యగును. హాస్యరసమున కిది యనుకూలమందురేని, హాస్యము నాటకములయందును అపేక్షణీయమే.

"అఙ్గమన్యేరసాః సర్వే కార్యనిర్వహణేఽద్భుతమ్."

(10) ఈపూర్వపక్షవాదులు కొందఱు రూపకములు వ్రాసియున్నారు. వీరికి, తెనుఁగున లక్ష్యలక్షణజ్ఞానము సున్న, సంస్కృతము తెలియనే తెలియదు [అందుఁగదా "నాట్య (లక్షణ) సాగరము" ఉన్నది], ఔచిత్యజ్ఞానము హుళిక్కి. వీరు కొందఱు హూణులడ్రామాలచైక్యములవినియుందురేమోకాని పాటింపరు. ఇందుం గొందఱు హూణాను వాదములను ఆంధ్రీకరించి తన్మూలములగు సంస్కృత నాటకములం దెనిఁగించిన ట్లభినయింతురు. వీరినాట్యశాస్త్రమిదిగో:—ఒకకథ, అది కొన్నియంకములు, అంకము కొన్నిరంగములఁట, ప్రతిరంగము కొన్ని పాత్రభాషితములు, అని ఇంతియ. వీరిభాషాజ్ఞానము, scene అనుపదము రంగమని యాంధ్రీకరించుకొనుటచేతనే తెల్లమగుచున్నది. వీరి "రంగము" కొంతవఱకు భరతోక్తమైన యంకలక్షణమును దాల్చియున్నది. ఆచొప్పున వీరి నాటకములలో 40 అంకములు, 50 అంకములును కలుగును. 10 అంకముల కెచ్చుకూడదని భరతమునిశాసనము. వీరి తెనుఁగు "డ్రామాలు" భరతాద్యుక్త రూపకోపరూపకములలో 28 టిలోను దేనను జేరవు.

కొందఱు మదీయ నాగానందముం గని, భాషాభేదమావశ్యకమని గ్రహించియు, నామార్గమవలంబించిన నాశిష్యు లగుదురని ద్వేషించి, నీచపాత్రముల కచ్చతెనుఁగనియొకరసాభాస పునియమము కల్పించుకొని ? నిర్వహించుకోలేక పరమనీచపాత్రములకు నిజనియమవిరుద్ధముగా * తత్సమముం బెట్టుచు, ఋషికన్యాది సత్పాత్రములచే మాల

*ఎవిసాజపుఁజనియమియెద, రదియేవంజయ్యువితువ నగునెవశౌవులం
జదుపుఁజనిఁగ్రామ్యుఁడయ్యును, పదయత చేశ్రోత్రియుండు సౌమ్యుం డెయగుర్.
ఇదియొక శాకుంతలమున చెంబడీవానిషద్యము.

మోదిగల చేతనుంబోలె మహారాజును "పభువులు" అనిపించుచు, నీచ పాత్రములైన చేటికాదులచే సీతాదిరాజకన్యాదులను, అతినమ్రతతో అతిసుకుమార సంబోధనచేయవలసినచో, అతితిరస్కారసూచకముగా మౌండ్యకశాఘాతాంగకర్తనాంకననిర్వాసనాది దండార్హముగా "రాచకూతురా" అని సంబోధనచేయించుచు, నటిని సూత్రధారునిచే "దేవీ" యని దేవిరింపించుచు, సూత్రధారుని నటిచే "దేవా" యని ఆఘోరింపించుచు, గ్రామ్యనాటకములు వ్రాయుచున్నారు.

> "గ్రామ్యత్వమనౌచిత్యం । వ్యవహారాకారవేషవచనానామ్
> దేశకులజాతివిద్యా । విత్తవయఃస్థానపాత్రేషు." రుద్రటుఁడు.
> వ్యాఖ్యః......"వచనం భాషా." నేమిసాధువు.

ఇందువలన నుత్తములకు నీచభాష (గ్రామ్యభాష) పెట్టుటయు నీచులకు ఉత్తమభాష (వ్యాకృతభాష) పెట్టుటయు గ్రామ్యతాదోషావహములనియు, మదీయప్రతిపక్షులకు గ్రామ్యాగ్రామ్యస్వరూపము తెలియదనియు, విశదముగదా.

వీరిరూపకములలో ౧. వాచికాభినయభంగము, ౨. ఔచిత్యభంగము, 3. రసశూన్యత, ౪. ఆంధ్రశారదను అంతరించినభాషగాఁ జేయుటయు. వీరు తమరూపకలక్షణానభిజ్ఞతనుకప్పుకొనువారై రసముకొఱకు లక్షణ ముల్లంఘించితి మని పీఠికలలో బూటకములు వ్రాసికొందురు. భాషానియమము వీరుచెప్పినట్లయగునేనియు రసముకొఱకు ఆనియమమును అన్యులు ఏల యుల్లంఘనము సేయరాదు.

వీరిలో కొందఱు అచ్చుమిశ్రభేద నిర్వాహణములో కణ్వదుష్యంతాద్యుత్తములపద్యములయందు ఎక్కువగా నచ్చుపెట్టి వారికి నీచతం గల్పించినారు. ఇట తత్సమతద్భవ దేశ్య పదములను పాత్రగుణానుసారముగా, ఉత్తములకు 3, 2, 1, మధ్యములకు 2; 2, 2, అధములకు 1, 2, 3, అనియేని కందాయములవలె పంపకము సేయవలయునా? పరిశుద్ధమైన్న యచ్చుచే నీచతయెట్లు తెలియును? ఈద్వైతముచే నీచనీచతరా

భేదమెట్లేర్పడును? ఆయద్వైతమున ఆభేదములు లేనే లేవుగదా? మధ్యముపాత్రములమధ్యత యెట్లు తెలియును? మరియు, సులువుగా నుండవలసిన రూపకరచన అచ్చునియమముచే కాఠిన్యముఁబొరయదా? నీచపాత్రనీచభాషాభేద నిర్వాహ్యములైన యంకగోష్ఠీప్రేంఖణ రాసకాదులగతి తెలుఁగున నధోగతియ గావలసినదా? (అచ్చతెనుఁగు శాకుంతలమఁట! పూర్వపక్షులమతమున సర్వప్రాకృతశాకుంతలముఁగదా దానికి తగినమూలము? అట్టిశాకుంతలమున్నదా?) ఈనాటకములో నీచపాత్రలకు అచ్చతెన్గుపెట్టితిమని ముందుగాసామాజికులకు ప్రకటనసేయుదురా? చేయుఁడు, చేసినను ఆభేదమును కనిపట్టువారు వారిలో నూర్గురి కొకరేనియుందురా? ఉందురుపో, ఆయొక్కరికొఱకా యీప్రయోగక్లేశము? సంస్కృతము తెలియని యీకవిగారు తెనుఁగుశబ్దము విన్నమాత్రాన నది తత్సమమో తద్భవమో దేశ్యమో చెప్పఁగలరా? సామాజికులనుతర్వాత పరీక్షింతము. స్వారవర్ణికమునిగదా మహేంద్రుఁడు ప్రార్థించెను? గ్రామ్యము పల్కినఁగదా, ఈపాత్రముయోగ్యత ఇట్టిదని సామాజికులకు వెంటనే తెలియును? మధ్యమధ్యను కవిగారు ఆడించుకొనుచువచ్చి ఇవి నీచపాత్రములని చెప్పిపోవుచుందురా? అచ్చతెన్గు ఇట్లు పనికిరాకపోయెఁగదా? గ్రామ్యముఁగొననిచో నుత్తమపాత్రముల మాహాత్మ్య పరిభ్రంశాదులను సూచించుట యెట్లు? యథాలిఖితవాచనమందు గ్రామ్యమును తప్పించుట యెట్లు? కావున గ్రామ్యము సరసరూపకరచయితలకు కంఠాభరణముగాను, విరసరూపకరచయితలకు కంఠపాశముగాను, తగులుకొన్నది. ఏమిచేసినను తొలంగదు. కొందఱెవరేని సంస్కృతమును భాషించిరో లేదో, భాషింపనివారున్న నుందురుగాక, వారెల్ల భాషింపవలసినవారుగావున, ఆయౌచిత్యముచే వారికి సంస్కృతము పెట్టుమని భరతాదేశము. శాతవాహనుఁడు మహిషీపరిభూతుఁడు కాకముందు ప్రాకృతభాషియే, అనంతరము ఆఱుమాసములకావల సంస్కృతభాషియే. ఆతనిచరితము రూపకముచేసినచో ఆభేదమును నిర్వహింపవల

యున్నదిగదా, అట్లు ఎల్లరచరితమును తెలియదు గావున తెలియనితావుల సామాన్యౌచిత్యము నవలంబింపవలయును. పూర్వము గొప్పవారు సంస్కృతమే మాటలాడుచుండిరి. ఆయాచారము రూపకములందు నిబద్ధమైనది. మనము పూర్వచరితమే ప్రాయికముగా వ్రాయుదుము గావున, ఉత్తమపాత్రములకు, వారు గ్రామ్యముపల్కిరను నిశ్చయము లేనందున, వ్యాకృతము పల్కవలసినవారగుటచేత, వారికి వ్యాకృతమే పెట్టుచున్నాము. పాటలు మొదలైనవి కొన్ని స్వాభావికములుగావు గాని స్వభావమునకు పైగా నాట్యధర్మి రూపకమందు రంజనార్థము వానిని చేర్చుకొమ్మని భరతాదేశము. లోకధర్మియందవి చేరవు.

XIII.

అతివాక్యక్రియోపేత మతిసత్త్వాతిభావికమ్
లీలాఙ్గహారాభినయం నాట్యలక్షణలక్షితమ్.
స్వరాలంకారసంయుక్త మశ్వస్థపురుషాశ్రయమ్
యదీదృశంభవేన్నాట్యం నాట్యధర్మీతుసాస్మృతా.

స్వరాలంకారములు పాఠ్యధర్మములు.

లోకేయదభియోజ్యంతు భద్రమత్రోపయుజ్యతే
మూర్తిమత్సాభిలాషంచ నాట్యధర్మీతుసాస్మృతా.
ఆత్రోక్తంచైవయద్వాక్యం నశృణ్వన్తిపరస్పరమ్
అనుక్తంశ్రూయతేయచ్చ నాట్యధర్మీతుసాస్మృతా.
శైలయానవిమానాని చర్మవర్మాయుధధ్వజాః
మూర్తిమన్తఃప్రయుజ్యన్తే నాట్యధర్మీతుసాస్మృతా
లలితైరఙ్గవిన్యాసైః తథోత్క్షిప్తపదక్రమైః
నృత్యతేగమ్యతేచాపి నాట్యధర్మీతుసాస్మృతా.

రంగమందు మృతిని సాంగోపాంగముగాఁ జూపి మృతభూమికాధారిచుట్టును ముప్పురిని సుందరీమణీభూమికాధారులం గూర్చుండఁబెట్టి పరిదేవనము పాడించినదానింగని యేద్పుల్లఘుహ్లాదయసామాజికుల

బాష్పములు ఆ 'డ్రామా' వలని కరుణరసమా? ఇది యవలక్షణముగా దఁట ! సరస మఁట ! గ్రామ్యము నింద్యమఁట ! నీచపాత్రలకు గ్రామ్యము పెట్టని 'డ్రామా'లంగూర్చి భరతముని చేసినశాసనమును వినుఁడు:—

XXV.

ప్రత్యఙ్గహీనంయత్కావ్యం వికృతంచప్రయుజ్యతే
నలక్షణకృతస్తస్య కార్యస్త్వభినయోబుధైః
భావాయేఉత్తమానాన్తు నతాన్మధ్యేషుయోజయేత్
యేభావాశ్చైవమధ్యానాం నతాన్నీచేషుయోజయేత్.
వాగఙ్గసత్త్వోపేతాః కావ్యార్థాఃభావయన్తీతిభావాః.

XXVII.

యోదేశవేషభాషారహితం కావ్యంప్రయోజయేద్దుష్టమ్
తస్యాప్యభిలేఖ్యఃస్యాద్ఘాతస్త్వజ్ఞైర్హిదోషజ్ఞైః

భరతముని ఇట్టికురూపకములనాడవలదని కుశీలవులకు ఆనవెట్టి, ఇట్టికురూపకములకు ఘాతపెట్టుండని దోషజ్ఞులకు ముదలవెట్టినాఁడు గదా, అవధరింపుఁడు.

ఈలఘుచర్చచే సిద్ధాంతితము:—గ్రామ్యత్యాగిరూపకమే గ్రామ్యరూపకము, అశాస్త్రీయము, కురూపకము. గ్రామ్యగ్రాహియే అగ్రామ్యము, శాస్త్రీయము, సురూపకము.

"యాన్తినాన్యాయప్రవృత్తస్య తిర్యఞ్చోపిసహాయతామ్
అపన్థానంతుగచ్ఛన్తం సోదరోపివిముఞ్చతి."

సంపూర్ణము.

శ్రీశారదార్పణమస్తు

చంద్రికాప్రెస్, చాకలపేట, చెన్నపురి—1934